1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

బుధవారం | డిసెంబర్ 18, 2024 | www.navatelangana.com

వెలిమినేడు మండలం అంశం అసెంబ్లీలో ప్రస్తావన

నవతెలంగాణ-చిట్యాల

నకిరేకల్ నియోజకవర్గంలో కొత్త మండలాల ఏర్పాటుకు సంబంధించి అసెంబ్లీలో మంగళవారం ప్రస్తావించిన ఎమ్మెల్యే వేముల వీరేశం కు వెలిమినేడు మండల సాధన సమితి ధన్యవాదాలు తెలిపింది. ఇటీవల అనేకసార్లు వెలిమినేడు మండల ఏర్పాటుకు సంబంధించి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మండలాల విషయం అసెంబ్లీలో లేవనెత్తినందుకు వెలిమినేడు మండల సాధన సమితి గౌరవాధ్యక్షుడు దేశబోయిన నరసింహ, అధ్యక్షుడు పోలగోని శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి కూనురు గణేష్, కోశాధికారి గోలి సాయి, ఆడెపు మహేష్, గోలి చింటు తదితరులు, ధన్యవాదాలు తెలిపారు.

రగ్గులు పంపిణీ



నవతెలంగాణ- త్రిపురారం

నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి తన సొంత నిధులతో మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల , ఆదర్శ పాఠశాల, ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు సుమారు 400 మందికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమాళ్ళ బుచ్చి రెడ్డి, ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చలి కాలంలో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని గ్రహించిన ఎమ్మెల్యే నాణ్యమైన బ్లాంకెట్స్ విద్యార్థులకు ఆయన తరపున అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అనుముల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనవత్ భాస్కర్ నాయిక్, పోలగాని సైదులు గౌడ్, బాలకృష్ణ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు, వెంకట్ రాం, రవి నాయక్, భారత్ రెడ్డి, మరియు మండల విద్యాధికారి రవి నాయక్, ఉపాధ్యాయులు పులిజాల విష్ణు కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.



అర్ధాకలితో ... మధ్యాహ్న భోజన కార్మికులు

- బిల్లులు, వేతనాలు చెల్లించి కార్మికులను ఆదుకోవాలి
- ఎన్నికలలో ఇచ్చిన హామీని అమలు చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

మధ్యాహ్న భోజన కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నారని సకాలంలో బిల్లులు చెల్లించి వారిని ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ముందు 48 గంటల మహా ధర్నాలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో బిల్లులు, వేతనాలు అందక అర్ధాకలితో అలమటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించటం కోసం అనేక రకాల అప్పులు తెచ్చి అప్పులు ఇచ్చిన వారిచే అవమానాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో బిల్లులు వేతనాలు చెల్లించి కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఇచ్చే గుడ్డు ధర రెండు గుడ్లకే సరిపోవటం లేదని మూడో గుడ్డు పెట్టాలని ప్రధానోపాధ్యాయులు రాజకీయ నాయకులు కార్మికులపై ఒత్తిడి చేస్తూ చేతకాకుంటే తొలగించేస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఇది సరైనది కాదని అన్నారు. మార్కెట్లో గుడ్డు ధర ఏడు రూపాయలు ఉంటే ప్రభుత్వం ఇచ్చేది ఐదు రూపాయలేనని వారంలో మూడు గుడ్లు పెట్టడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని కోరారు. మధ్యాహ్నభోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణమాట్లాడుతూ కార్మికులు పథకం ప్రారంభ దశ నుంచి కట్టెల పొయ్యి పై వంట చేయడం వల్ల కండ్లకు పొగసూరి కండు, పొయ్యిలో మంట ఊది ఊది ఊపిరితిత్తులు చెడి అనేకమంది దావకణాల పాలైనారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు, గుర్తింపు కార్డులు, ప్రోసిడింగ్ ఆర్డర్స్, కాటన్ దుస్తుల డ్రెస్ కోడ్, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పెంజర్ల సైదులు, లక్కపాక రాజు, యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె కరీమున్నీస ఉపాధ్యక్షులు పానుగంటి లక్ష్మమ్మ, మేడి హంస, జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, చింత సంగీత, జిల్లా నాయకులు వట్టి కోటి అంజమ్మ, దండ పుష్పలత, వేముల ఇందిర, ఎస్ స్వాతి, వి సైదమ్మ, ఆర్ సైదమ్మ, జగదాంబ, సైదమ్మ, మంగ, యాదమ్మ, అలివేలు, నిర్మల, జగదాంబ, వసంత, గణేష్, పార్వతమ్మ, కవిత, సరిత, విజయ, రేవతి, దెబోరా, కోటమ్మ లక్ష్మి, సుశీల, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కాలువ మట్టి..

- యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా
- వరదకాలువ మట్టి మాయం
- చోద్యం చూస్తున్న అధికారులు

కాసుల వర్షం

నవతెలంగాణ -పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంలో చలకుర్తి గ్రామ పరిధిలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ, లోలెవల్ కెనాల్‌లో అక్రమార్కులు దర్జాగా మట్టిని తవ్వి తరలిస్తున్నారు. ఈ ప్రాంతాల పరిధిలో మట్టికి మంచి గిరాకీ ఉండడంతో పగలు అయితే తమ బండారం బయటపడుతుందని రాత్రి సమయంలో పదుల సంఖ్యలో టిప్పర్లతో అక్రమంగా తవ్వేస్తున్నారు. సాధారణంగా చెరువులు, ఎన్నెస్పీ భూములు, ప్రభుత్వ భూముల్లో మట్టిని తరలించాలంటే సంబంధిత శాఖల అనుమతి తప్పనిసరి. కానీ నిబంధనలు బేఖాతరు చేస్తూ సరాసరి ఎన్నెస్పీ కాలువ మట్టిని జేసీబీల సాయంతో మట్టిని తవ్వి పెద్ద టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. హాలియాపరిధిలో ప్రయివేట్ లేఅవుట్లు, ఇళ్ల, షాపుల పునాదులు, లోతట్టు ప్రాంతాలను నింపేందుకు బేరాలు కుదుర్చుకొని ఇక్కడి మట్టిని తవ్వి తరలించేస్తున్నారు. ఐదు రోజులుగా రాత్రి సమయాల్లో పది రోజుల నుంచి అక్రమార్కులు దర్జాగా మట్టిని తవ్వి పలు ప్రాంతాలకు తరలిస్తున్నారు.అయినా సంబందిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

> **జిల్లాలో మట్టి దందా జోరుగా సాగుతోంది. మట్టికి మంచి గిరాకీ ఉండడంతో కొంతమంది అక్రమార్కులు ఎన్నెస్పీ భూములు, ప్రభుత్వ భూముల్లో, కాలువల్లో మట్టిని తవ్వి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు చోద్యం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.**

మట్టి మాయం.. భూములు అన్యాక్రాంతం

వరదకాలువ మట్టి అక్రమ రవాణా చేసిన ప్రాంతాల్లోని స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయి. కొందరు ఆ భూములను చదునుచేసి సేద్యం చేస్తున్నారు. మరికొందరు ఖాళీ స్థలాల్లో నిర్మాణాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇరిగేషన్ శాఖ అధికారులు ఖాళీ స్థలాల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేసి విలువైన స్థలాలు కాపాడుతామని చెబుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. దీంతో వరదకాలువ కట్టల మట్టి గత ఆనవాళ్లుగా మిగిలిపోయాయి. వెంచర్లకు, ఇండ్ల నిర్మాణాల బేస్మెంట్, రోడ్ల ఫార్మేషన్, వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చేందుకు, ఇలా పలు అవసరాలకు మట్టి అక్రమ రవాణా చేస్తున్నారు.కృష్ణ పట్టే ప్రాంతం చింతల పాలెం కు చెందిన ఒక వ్యక్తి, హాలియా కు చెందిన మరో వ్యక్తి,జేసీబీ తో తనకున్న టిప్పర్ల తో మట్టిని వెంచర్లకు అనుమతి లేకుండా తోలుకుంటి లక్షల రూపాయలు ఆరిజిస్తున్నట్లు మండలం లో చర్చ జరుగుతుంది.ఇప్పటీ కైనా ఏఎంఆర్పీ అధికారులు స్పందించి చీకట్లో నడుస్తున్న మట్టి దందాను అరికాట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మట్టి అక్రమ రవాణా చేస్తే చర్యలు

ఏఎం ఆర్పీ జేఈ మల్లయ్య

పెద్దవూర మండలంలో వరదకాలువ మట్టి అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటాం. రెవెన్యూ సిబ్బందితో నిఘా పెట్టిస్తాం. గత ఐదు రోజులుగా వరద కాలువ మట్టిని అనుమతి లేకుండా టిప్పర్ల ద్వారా వెంచర్లకు తోలుతున్నట్లు సమాచారం అందినది.. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

సీపీఎస్ఈయూ రాష్ట్ర కార్యదర్శిగా ఎండి .షఫీయుద్దీన్



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణానికి చెందిన ఎండి.షఫీయుద్దీన్ టీఎస్‌యూపీఎస్ఈయూ రాష్ట్ర కార్యదర్శిగా నియామకమయ్యారు. ప్రస్తుతం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం జైత్రం తండా మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు అయ్యేంతవరకు సంఘం పోరాడుతుందన్నారు. జీపీఎఫ్ విధానం వచ్చేంతవరకు సంఘం ప్రతి ఒక్క సభ్యుడు నిరంతరంగా ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రాష్ట్ర కార్యదర్శిగా ఎండి.షఫీయుద్దీన్ ఎంపిక కావడం పట్ల పలువురు అభినందించి సన్మానించారు.

ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకు ఎల్పిజి గ్యాస్ సిలిండర్ పొందగోరేవారు గతంలో దరఖాస్తు చేయని వారు ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయాలలో ఉన్న ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు తో పాటు, ఎల్పిజీ వినియోగదారు నంబరు, ఆధార్ కార్డు వివరాలు, జిరాక్స్, ఎల్పిజి గుర్తింపు ధ్రువపత్రాలతో సహా దగ్గరలోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయం లేదా ఎంపీడీవో కార్యాలయాలలో ని ప్రజా పాలన సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.


లగచర్ల రైతులపై కేసులను ఎత్తేసి విడుదల చేయాలి

- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావులి
- బీఆర్ఎస్ నిరసన ర్యాలీ.. అంబేద్కర్ విగ్రహానికి వినతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

కొడంగల్ లగచర్ల రైతులపై కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమెల్మ్యే నల్లమోతు భాస్కర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి చిత్ర హింసలకు గురి చేశారని రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలిపాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం పట్టణంలోని రెడ్డి కాలనీలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ఆధ్వర్యంలో ప్ల కార్డులు చేతబూని నిరసన ర్యాలీ నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి తో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల సద్బుద్ధి ప్రసాదించాలనికోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ చైర్మెన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, నల్గొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా మాజీ కో-ఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ, మాజీ ఏఎంసీ చైర్మెన్లు ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి,మట్టపల్లి సైదయ్య యాదవ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీర కోటిరెడ్డి, తాజా మాజీ జెడ్పీటీసీ ఆంగోతు లలిత హాతిరాం నాయక్, మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, పూనాటి లక్ష్మీనారాయణ,ఎండి షోయబ్, బీఆర్ఎస్ యూత్ పట్టాణ కార్యదర్శి గయాస్,ఫయాజ్, ఇమ్రాన్ గుడిసె దుర్గాప్రసాద్, ఇస్మాయిల్(చోటు) తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ : లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకమైన దుర్మార్గమైన ప్రభుత్వం పాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు తమ భూమి తమకే ఉండాలని ప్రతిఘటించిన రైతులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా జైల్ లో పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.తమ భూములు ఇవ్వని రైతులపై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, నాయకులు యానాల లింగారెడ్డి, రాచకొండ వెంకన్న, దైదపరమేశం, టీ ప్రభాకర్ రావు తదితరులు ఉన్నారు.

నాగర్జునసాగర్ :కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులని అరెస్టు చేసి బేడీలు వేసి జైలుకు పంపినందుకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక హిల్‌కాలనీ బస్టాండ్‌లో నిరసన తెలియజేస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ కౌన్సిలర్ రమేష్ మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పి బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు లక్ష్మణ్ నాయక్ ,అర్జున్ ,శివ ,వీరయ్య ,పల్లవోలు రమణ ,షరీఫ్, ముత్తయ్య పిట్ట సైదులు, షేక్ హాజీ ,నసీర్ అన్వర్ ,సుభాని ,షేక్ ముజ్జు ,మహేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు..

చండూరు : కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు



కురపాటి సుదర్శన్ డిమాండ్ చేశారు.మంగళవారం మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గుండ్రపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ మేరకు లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను రద్దుచేసి,జైల్లో నుంచి విడుదల చేయాలని శాసనసభలో చర్చకు అనుమతించాలని అన్నారు. నిరంకుశ పాలనను నిరసిస్తూ ప్రజలంతా అన్నదాతలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్నగౌడ్, తుమ్మలపల్లి గ్రామశాఖ అధ్యక్షులు కురుపాటి లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ కావాలి మంగమ్మ ప్రసాద్, టిఆర్ఎస్వీ అధ్యక్షులు పనస లింగస్వామి, బేరె చంద్రశేఖర్, వీరమల్ల స్వామి, అద్దంకి కిరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ :లగచర్ల రైతులను బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల కార్యదర్శి పిడిగం నాగయ్య ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ పిలుపుమేరకు,మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆదేశానుసారం ఆయన ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మండలం లోని కొంపల్లి గ్రామం లో అంబేద్కర్ గారి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఎ.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల రైతు విభాగం అధ్యక్షులు పగడాల పెద్దిరాజు, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీను ముదిరాజ్ ,వీరబోయిన మల్లికార్జున్ ,పల్లె నరేష్ ,కోమల్ల బుచ్చిబాబు ,ఇరిగి రవి ,పల్లె శ్రవణ్ ,మహేష్ ,నాగరాజు, బిఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్కాన్ చేయండి.. చెస్ టోర్నమెంట్‌లో పాల్గొనండి

- బ్రోచర్ రిలీజ్ చేసిన ఎమ్మెల్యే బీఎల్ఆర్
- క్రీడాకారులకు ప్రత్యేకంగా 42 బహుమతులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

డైమండ్ చెస్ అకాడమీస్ అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ నేతృత్వంలో నల్గొండ జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్ బ్రోచర్‌ను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) మంగళవారం అవిష్కరించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెస్ టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరించి ఎమ్మెల్యే బిఎల్ఆర్. మాట్లాడుతూ ఉత్సాహవంతులైన చెస్ క్రీడాకారులు జిల్లాస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొని తమ ప్రతిభను చాటాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మా శెట్టి శ్రీనివాస్ (డైమండ్) చెస్ క్రీడాకారిణి దివ్యశ్రీ లు మాట్లాడుతూ జిల్లాస్థాయి అండర్ 19 చెస్ పోటీలు ఈనెల 22న పట్టణంలోని ఐఎంఏ బిల్డింగ్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు. చెస్ టోర్నమెంట్ లో పాల్గొనే వారందరికీ ఉచితంగా మధ్యాహ్న భోజనం సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. పాల్గొనబోయే చెస్ క్రీడాకారులు 200 రూపాయలు ఎంట్రీ ఫీజు స్కాన్ చేసి చెల్లించి, తమ తమ పేర్లు నమోదు చేసుకోనే సదుపాయం కల్పించినట్టు తెలిపారు.. క్రీడాకారులకు సౌకర్యం కోసం.. వివరాల కొరకు 9246137777 సంప్రదించాలని వారు కోరారు. మూడు ప్రత్యేక బహుమతులు ఈ టోర్నమెంట్ లో పాల్గొనబోయే అండర్-7, అండర్-9, అండర్-11, అండర్- 13, అండర్-15, అండర్-17, అండర్-19, బాల, బాలికల చెస్ క్రీడాకారులకు వేర్వేరు 21 బహుమతులు, బాలికలకు 21 బహుమతులు బాలురులకు 21 బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ (కిరాణం) ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోల సైదులు ముదిరాజ్, లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు లింగయ్య,, చక్క రాజేందర్, లింగయ్య, వేణుగోపాల్ చార్యులు, రాంబాబు, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాల తొలగింపు

- 15 గుంటల ప్రభుత్వ భూమి స్వాధీనం
- చైర్మెన్, తహసీల్దార్ మధ్య వాగ్వాదం
- ప్రభుత్వ భూమి అంటూ బోర్డులు ఏర్పాటు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడలో గత పాలనలో ఆక్రమణలకు గురైన విలువైన ప్రభుత్వ భూములను అధికారులు తిరిగి స్వాధీనం చేసుకుంటున్నారు.. అక్రమంగా నిర్మించిన కట్టడాలు, ఫెన్సింగులు తొలగించి ప్రభుత్వ స్థలం పేరిట హెచ్చరిక బోర్డులో ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలోనే నార్కట్ పల్లి అద్దంకి హైవేపై ఉన్న 626 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్ సోదరి రాయపూడి భవాని ఆక్రమించినట్టు గుర్తించిన రెవెన్యూ అధికారులు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆదేశాలతో ఆ సర్వే నెంబర్ లో వేసిన ఫెన్సింగ్ ను ఇతర కట్టడాలను తొలగించారు. ఆక్రమణకు గురైన సుమారు మూడు గంటల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. సమయంలో మున్సిపల్ చైర్మెన్ తిరునల్ భార్గవ్, తహసీల్దార్ హరిబాబు మధ్య వాగ్వాదం జరిగింది. దీని విలువ సుమారు కోటి రూపాయల వరకు ఉంటున్నది. అదే విదంగా ఆ రహదారి పైనే తాపీ సెంట్రింగ్ వడ్రంగి సంఘాలు ఆక్రమించిన 12 గంటల భూమిని స్వాధీనం చేసుకున్నారు. అక్కడ నిర్మించిన గదిని పిల్లర్లను జెసిబి ద్వారా తొలగించారు. అక్రమ నిర్మాణాలకు తొలగింపును సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ స్వయంగా పర్యవేక్షించారు. సుమారు నాలుగు గంటల పాటు అక్రమ కట్టడాల కూల్చివేతలు జరిగాయి.

ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తేనే కూల్చివేశాం : తహసీల్దార్

626 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లు మా విచారణలో తేలింది. అద్దంకి నార్కెట్పల్లి హైవే రోడ్డుపై ఈ ప్రభుత్వ భూమిని కబ్జా చేశారు. కోట్ల రూపాయలు విలువ చేసే భూమిని కాపాడేందుకు అక్రమ కట్టడాలను తొలగించాం. ప్రభుత్వ భూమిని కాపాడేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

నోటీస్ ఇవ్వకుండానే కూల్చివేశారు...చైర్మెన్ తిరునగర్ భార్గవ్

నార్కెట్పల్లి అద్దంకి హైవే రోడ్డుపై తన సోదరి రాయపూడి భవాన 2012లో పట్టా భూమిని కొనుగోలు చేశారు. 711 సర్వే నెంబర్లు 22 గుంటల భూమిని కొనుగోలు చేశాము. అప్పుడే మా భూమిని కాపాడుకునేందుకు చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేశాం. 12 సంవత్సరాల తర్వాత ఇప్పుడు రెవెన్యూ అధికారులు వచ్చి మా భూమిలో ప్రభుత్వ భూమి ఉందని మా ఫినిషింగ్ అక్రమంగా కూల్చివేశారు. కనీసం , సమాచారం ఇవ్వకుండానే కూల్చివేశారు. అధికారుల చర్యలు కక్ష సాధింపు చర్యలుగా ఉన్నాయి.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: AMANGAL
E.P.NO.6OF 2022 IN OS.NO. 248 OF 2006

Between: -
Nam Narayan Reddy ......Decree Holder
AND
B.Yadagiri Reddy and Others ......Judgment Debtors

To :
1. JDR 4. Nam Manmohan Reddy S/o Late Laxma Reddy. aged 62 years,
2. JDR 5. Nam Madan Reddy S/o Late Laxma Reddy, aged 59 years, Both Occ: Agril, R/O Nagilla village of Madgul mandal.
3. JDR 6. Gaddam Prameelamma W/o Sudhakar Reddy, aged 67 years, Household,R/o Varkala village of Chinthapally mandal, Nalgonda district
4. JDR 7. Thumpaly Kanthamma W/o Late Dasharath Reddy. aged 65 years, Occ: Household, R/o H.No.8-285, Lenin Nagar, Balapur village of R.R.District.
5. JDR 8. Gummala Vajramma W/o Srinivas Reddy., aged 64 years, Occ: Agril. R/o Thummalur village of Maheshwaram mandal, R.R.District.
6.JDR10. Sudini Mangamma W/o Goverdhan Reddy, aged 55 years, Household.R/o H.No.9-6-10, Durga Bhavani Nagar, Champa pet. Santhosh nagar, Hyderabad...

Please take Notice that above named Decree Holder, filed E.P NO.06/2022 IN O.S.NO.248/2006 in respect of the suit Land part and parcel of land admeasuring Ac. 6-00 gts., in sy.no. 185 situated at Nagilla village ofMadgul Mandal, Ranga Reddy District, hereinafter called the suit schedule property. The above E.P is posted to 23-12-2024 for your appearance. Any persons intend to oppose either in person or through a pleader with their defense, if any, at 10-30 A.M., appear on the above said date before the Hon'ble, Court, failing which the E.P will be heard and determined ex-parte.

//BY ORDER OF THE HON'BLE, COURT//

K SREENIVAS,
Advocate
C/O.AMANGAL
TOWN & Mandal,
Ranga Reddy District
Cell: 9849435060

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | డిసెంబర్ 18, 2024 | www.navatelangana.com

ఐకేపీ సెంటర్లలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



నవ తెలంగాణ-తిరుమలగిరి

ఐకెపి సెంటర్లో ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు. తిరుమలగిరి మండలం జలాలపురం గ్రామంలోని ఐకెపి సెంటర్ లో రైతులు ధాన్యం పోసి నేటికీ నెల రోజులు కావస్తున్నా ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయకపోవడం కొనుగోలు చేసిన ధాన్యాన్ని లోడింగ్ చేయకపోవడం రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఒకపక్క రైతు వెన్నుముక అని చెప్పుతూ రైతుల వెన్ను విరిచేస్తుంది ఈ ప్రభుత్వం అన్నారు. రైతు ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయాలి రైతు పండించిన ప్రతి పంటకి గిట్టుబాటు ధర ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ ను సందర్శించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కడెం లింగయ్య, కడారి లింగయ్య, గజ్జి రవి, దండిగ లింగయ్య, ఎల్లంల సోమయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు

ప్రజల గొంతుక నవతెలంగాణ

క్యాలెండర్ ఆవిష్కరణలో డీఎస్పీ రవి



నవతెలంగాణ-సూర్యాపేట

సమస్యల సాధనలో నవతెలంగాణ దినపత్రిక ప్రజల గొంతుకగా నిలుస్తోందని డీఎస్పీ రవి అన్నారు. మంగళవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో నవతెలంగాణ దిన పత్రిక 2025 సూర్యాపేట క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. డిజిటల్ పోటీ యుగంలో అగ్ర పత్రికలకు దీటుగా నవ తెలంగాణ దిన పత్రిక వార్తల పరంగా తన సత్తా చాటుతోందని కొనియాడారు. పత్రికలో పని చేసే రిపోర్టర్లు, ఉద్యోగులు, సిబ్బంది క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రజల ఆదరాభిమానాలతో నవ తెలంగాణ దిన పత్రిక మరింత అభివృద్ధి సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఏడివిటి డివిజన్ ఇన్‌చార్జి యం.వెంకట్ రెడ్డి, రిపోర్టర్ జహంగీర్ పాల్గొన్నారు.

కోదాడలో కడకనాథ్ కోళ్ల వ్యాపారం

- స్వయం ఉపాధితో మంచి ఆదాయం
- గోండ్రియాల గ్రామ శివారులో కడకనాథ్ కోళ్ల పెంపకం

నవతెలంగాణ-కోదాడరూరల్

జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవటం అనేది ప్రతి ఒక్కరి కల. ప్రభుత్వ ప్రయివేటు రంగాల్లో రాణించేవారు అనేక మంది యువతను మనం చూస్తున్నాం. చదువుతో సంపాదించిన విజ్ఞానాన్ని స్వయం ఉపాధిగా మలుచుకుని రాణించేవారు చాలా అరుదు. అందులోనూ వ్యవసాయంలో రాణించాలనుకోవటం ప్రస్తుత పరిస్థితుల్లో సాహసమే మరి. కానీ పట్టుదల, కార్యసాధన ఉంటే సాధించలేనిది వుండదని నిరూపిస్తున్నాడు సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన ఓ యువకుడు. ప్రస్తుతం నాటుకోడి మాంసానికి డిమాండ్ బాగా పెరగడంతో పెరటి కోళ్ల పెంపకం సైతం నేడు ప్రత్యేక కుటీర పరిశ్రమలా మారింది. ఈ నేపథ్యంలోనే కోదాడ పట్టణానికి చెందిన కొమ్మరాజు సాయి కడక్ నాథ్ కోళ్ల, పెంపకం చేపట్టి మంచి ఆదాయం వైపు అడుగులు వేస్తున్నాడు. యువకుడు వినూత్నమైన ఆలోచనతో ముందుకు వెళుతున్నందుకు పలువురు అభినందిస్తున్నారు.

కడకనాథ్ కోడి విశిష్టత..

ఆ కోడి మాంసం కిలో రూ.900, దీని కోడి పిల్ల ఖరీదు 70 రూపాయలు..దీని గుడ్డే ఒక్కటి 45 రూపాయలు. అమ్మో అంత ఖరీదా ? ఏంటి దీని స్పెషాలిటీ అని ఆశ్చర్యపోతున్నారా ఆ విషయానికి వస్తే ఒక్కటి కాదు ఈ కోడి పేరు, రూపం దగ్గర్నుంచి అన్నీ ప్రత్యేకతలే.. అంతేకాదు దీని మాంసం ఎన్నో పోషక విలువలు కలిగి ఉండటంతో పాటు అరుదైన ఔషధ లక్షణాలు సైతం కలిగి ఉంటుంది. అందుకే ఇది



ఇటు మాంసప్రియుల్నే కాదు అటు ఆరోగ్యరాయుళ్లని సైతం విశేషంగా ఆకర్షిస్తోంది.

దేశవ్యాప్తంగా అత్యంత ప్రాచుర్యం

అత్యంత పోషక విలువలు, రోగ నిరోధక శక్తి కలిగిన భారతీయ పెరటి జాతి నాటు కోడి పేరు కడక్ నాథ్. ఈ కోడి ఇప్పుడు దేశవ్యాప్తంగా అత్యంత ప్రాచుర్యం పొందుతోంది. ఈ కడక్ నాథ్ కోళ్ళను దీని స్వస్థలం అయిన మధ్యప్రదేశ్ లోకాలి-మాసి(నల్లని మాంసం కలది) అని పిలుస్తారు. ఇప్పటివరకు ఈ 'కడక్ నాథ్' కోడి మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్లోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే దొరికే స్థానిక జాతికి చెందిన నాటుకోడిగానే ఉంది. ఎందుకంటే ఆయా రాష్ట్రాల్లో నివసించే గిరిజనులు, కొండ జాతులు, ఆదివాసి ప్రజలు, గ్రామీణ ప్రాంతాల వారే ఈ కోళ్లను పెంచేవారు. అంతేకాదు వారు దీన్ని పవిత్ర మైన జాతిగా గుర్తించి దీపావళి పండుగలో దేవునికి నైవేద్యంగా పెడతారు. అయితే దీని ప్రత్యేకతల దృష్ట్యా అంతరించి పోతున్న నాటు కోడికి ప్రత్యామ్నాయంగా ఈ కోళ్ళను కూడా పెంచవచ్చని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. అయితే ఇదే జాతి కోడి మరో రెండు రంగుల్లోనూ లభిస్తుంది. ఇప్పటిదాకా మనం చెప్పుకున్నవి. నల్లని జాతి జెట్ బ్లాక్ రకానికి చెందినవి కాగా ఇవి ఇంకా పెన్సిల్, గోల్డెన్ అనే మరో రెండు రంగుల్లోనూ లభ్యమవుతాయి. కడక్ నాథ్ కోళ్ళకు రోగనిరోధక శక్తి ఎక్కువ. ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకోగలవు. ఈ జాతి కోళ్ళలో పొదుగుడు లక్షణం తక్కువ. ఆరు నెలల వయసు నుండే గుడ్లు పెట్టడం ప్రారంభిస్తాయి. వేసవిలో సుమారు 100 గుడ్లు పెడుతుంది. 7 నెలల వ్యవధిలో ఈ కోడి కేవలం 1.5 కేజీల బరువు మాత్రమే పెరుగుతుంది.దీని మాంసం బొగ్గులాగా నల్లగా ఉంటుంది, దీని మాంసం తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులే చెబుతున్నారు. దీన్ని తింటే జీర్ణ శక్తి, రోగ నిరోధక శక్తి పెరుగుతుందట. పైగా ఈ దీని మాంసం ఇంత ఆరోగ్యకరంగా ఉండటానికి కారణం ఈ కోడి శరీరంలో చాలా తక్కువ కొవ్వు ఉంటుంది. ఈ కోడి మాంసంలో ఔషధ గుణాలు చాలా ఎక్కువ కాబట్టి దీనిని మందుల తయారీలో కూడా ఉపయోగిస్తారు. అంతేకాదు కడక్‌నాథ్ కోడి మాంసాన్ని హెూమియోపతిలో నరాల సంబంధిత వ్యాధులను నయం చేయడానికి వాడతారు. గిరిజనులు కూడా కడక్‌నాథ్ కోడి రక్తాన్ని దీర్ఘకాలిక వ్యాధుల నివారణలో, మూలికా వైద్యంలో ఉపయోగిస్తారు. ఇంతటి లాభాలు ఉండటం యువకుడు ఈ కోళ్ల పెంపకాన్ని ఎంచుకున్నట్లుగా తెలిపారు. ప్రస్తుతం మన జిల్లాలో వీటి పెంపకం అంతగా ప్రాచుర్యం లేదని, ఇప్పుడిప్పుడే దీని విలువ తెలుస్తుందని యువకుడు సాయి తెలిపారు. మంచి ఆదాయం గడించి నాలాంటి యువకులకు వీటి పెంపకం పై అవగాహన కల్పిస్తానని పేర్కొన్నారు.

జీపీ కార్మికుల అరెస్టులు అప్రజాస్వామికం

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యం.రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వరు



నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ పార్టీ సంవత్సర కాలంలో గ్రామ పంచాయితి కార్మికుల సమస్యలను పరిష్కారం చేయకుండా, కనీసం నిరసన కూడా తెలపకుండా జిల్లా వ్యాపితంగా నాయకులను, కార్మికులను అరెస్టులు చేయటం ప్రజాస్వామ్య విరుద్ధం అని, ఈ చర్యను ప్రజాతంత్ర, లౌకిక శక్తులు, మేధావులు ఖండిచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యం.రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ప్రభుత్వ అనుమతి పొంది హైదరాబాద్ ధర్నాకు జిల్లా వ్యాపితంగా వెళుతున్న గ్రామ పంచాయతి కార్మికుల అరెస్టులపై వారు మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. పారిశుధ్య కార్మికులుగా తమ ఆరోగ్యాలను ఫణం గా పెట్టి ప్రజలకు సేవలందించటం లో కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వారికి పని భద్రత, ఆరోగ్య భద్రత, ఆహార భద్రత లేవన్నారు. గ్రామ పంచాయతి కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం మరింత ఐక్యంతో పోరాటలు చెయ్యాలని పిలుపు నిచ్చారు.



హుజూర్‌నగర్: రాష్ట్రంలో గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షులు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు పోసనబోయిన హుస్సేన్ వారు అన్నారు. జీపీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులో జరుగుతున్న కార్యక్రమానికి వెళ్తున్న కార్మికులను హుజూర్‌నగర్ పోలీసులు అరెస్టు చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోలీసులు అక్రమంగా ముందుస్తు అరెస్టు చేయడం అన్యాయమన్నారు. అరెస్టులతో పోరాటాలు ఆగవన్నారు. ఈకార్యక్రమంలో షేక్ అస్సాన్మియా, వెంకట్‌రెడ్డి, సీహెచ్ శ్రీను, వీరారెడ్డి, చంటి, నవీన్, సరిత, పొదిళ్ల నాగరాజు, గౌస్, మేరీ, రత్నం, కొండలు, ఎల్లమ్మ, కష్టాలు నాగరాజు, అంజయ్య, నాగేశ్వరరావు, కష్టాల నాగరాజు, వినోద్, రామారావు, కనకయ్య, మట్టయ్య లింగం, శ్రీను, కాటయ్య, ఎంకన్న పాల్గొన్నారు.

కోదాడరూరల్: జీపీ కార్మికులను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం సరైనది కాదని సీపీఐ(ఎం) నడిగూడెం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్నలు అన్నారు. మంగళవారం నడిగూడెం మండలంలో అరెస్టయిన జీపీ కార్మికులకు సంఘీభావం తెలిపి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ. నాల నాయకలు నాగరాజు, విరస్వామి, వెంకన్న, నాగభూషణం, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులను, ఆశ వర్కర్లను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకూబ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఆశా వర్కర్లు తమ సమస్యల పరిష్కారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తుండగా వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బందించడం సరైందికాదన్నారు. గ్రామపంచాయతీలో పనిచేసే సిబ్బంది నూటికి 90 మంది ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాలే ఉన్నాయని వీరి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. వారి వెంట బాలకృష్ణ, నాగరాజు, ఇసాక్, గంగరాజు, రాముల నాయక్, రవి, వెంకటాచారి, మరియమ్మ, మౌలానా, లింగమ్మ, నరసయ్య, ముత్తయ్య అంజయ్య, పెద్ద సైదులు, రమేష్, నరహరి ఉన్నారు.

ఎస్సారెస్పీ జలాలను విడుదల చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు

నవతెలంగాణ-నూతనకల్



యాసంగి వరిసాగు కోసం మండల రైతాంగానికి ఎస్సారెస్పీ జలాలను వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తొట్ల మల్సూర్ స్మారక భవనంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన వరి విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లో భాగంగా రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసాను అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మండల కమిటీ సభ్యులు తొట్ల అచ్చయ్య, బత్తుల తిరుమలేష్ కూసు సైదులు బొజ్జ శ్రీను గాజుల జానయ్య పొన్నం అబ్బయ్య, గజ్జల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

కేసీఆర్‌ను కలిసిన మాజీ డైరెక్టర్ తిరుమల్‌రావు

నవతెలంగాణ-నూతనకల్



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు మంగళవారం ఎర్రవెల్లి లోని కేసీఆర్ ఫామ్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కేసీఆర్ పరిపాలనలోనే తమ నియోజకవర్గంలోని రైతులకు సాగునీరు అందిందని, 24 గంటల నాణ్యమైన కరెంటు పొందామని, ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేవని చర్చించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సాగునీటి సమస్య నాణ్యమైన విద్యుత్ కొరత అనేక సమస్యలు ఎదుర్కొంటూ గత పాలన కెసిఆర్ పాలనే బాగుందని మండల ప్రజలు అంటున్నారని కెసిఆర్ తో తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ రానున్న రోజులు మనవేనని త్వరలోనే మళ్లీ ప్రభుత్వం ఏర్పడి రైతు సమస్యలను పరిష్కరిస్తామని అన్నట్లు పేర్కొన్నారు.

సీఎం కప్ క్రీడాపోటీలు ప్రారంభం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



రెండవ రోజు సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లా యువజన క్రీడల అధికారి జి రామచంద్రరావు మంగళవారం గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ప్రారంభించారు. జిల్లా స్థాయిలో ఈ నెల 16 నుండి 21 వరకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందని డివైఎస్ఓ తెలిపారు. కబడ్డీ, బాస్కెట్బాల్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల మైదానంలో బ్యాడ్మింటన్ ఎస్‌వి డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. కబడ్డీ పోటీలకు బాయ్స్ అండ్ గర్ల్స్ 56 టీములు, బాస్కెట్బాల్, షటిల్ కొరకు 102 మంది క్రీడాకారులు. మొత్తం 675 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని డివైస్ ఓ జి రామచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ అజీమ్ బాబా, పిటి అధ్యక్షులు మల్లేష్, సెక్రటరీ శ్రీనివాస్, టీజీపీఈటి అధ్యక్షులు రామ్మోహన చారి, సెక్రటరీ సీతారామరెడ్డి, భాస్కెట్ బాల్ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ ఎస్.కె ఫారుక్, అసిస్టెంట్ ఎస్జిఎఫ్ సెక్రటరీ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON`BLE I ADDL. JUNIOR CIVIL JUDGE AT KODAD
O.S. NO. 254/2024
Between:
Mekala Lingamma ...Plaintiff
AND
Chimata Nagamani and Anither ...Defendant
NOTICE
To
To whom so ever it may concern. (D2)
పైన తెలిపిన ప్రతివాది నెం 2 వారి హాజరు కొరకు పైన తెలిపిన కోర్టు యందు ది. 19-12-2024 హాజరు కొరకు వాయిదా ఉన్నది. కావున ప్రతివాది నెం 2 అక్షేపణలు ఉన్న యెడల ది. 19-12-2024 ఉ॥గం॥ 10.30 ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట మీ లాయర్ ద్వారా గాని, మీరు గాని కోర్టు నందు హాజరు కావలెను. లేని యెడల కేసును కోర్టువారు విచారించి తగు నిర్ణయం కోర్టు వారు నిర్ణయించెదరు.
//కోర్టు వారి అనుమతితో//
బి.హెచ్. కిషోర్ కుమార్
న్యాయవాది, ఖమ్మం.
సెల్: 9440834239
ది:17-12-2024
ఖమ్మం

రేపు ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో వాహనాల వేలం

నవతెలంగాణ-హుజూర్ నగర్

పట్టణంలోని ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో వివిధ కేసులలో సీల్ చేసిన 15వాహనాలను ఈనెల 19వ తేదీన వేలం వేయడం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ నాగార్జున రెడ్డి తెలియజేశారు జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించబడుతుందని వేలంపాటలో పాల్గొనదలచిన వారు అదే రోజు స్టేషన్లో ముందస్తు ధరావత్ చేసి వేలం పాటలో పాల్గొనవచ్చుని తెలియజేశారు

ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి

- ఆర్డీఓ, సఖి, ఎస్వీ కాలేజీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవ తెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన ఆర్‌డిఓ కార్యాలయంలోని ఎలక్షన్ సెల్‌ని పరిశీలించి సిబ్బందికి ఫారం-6, 7, 8లపై పలు సూచనలు చేశారు. అలాగే రికార్డ్ గదిని పరిశీలించారు. సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని, ధరణి పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. తదుపరి కేంద్రీయ విద్యాలయ కేంద్రం సూర్యాపేటలో ఏర్పాటు చేసేందుకుగాను ఎస్‌వి డిగ్రీకళాశాలలో తాత్కాలిక బిల్డింగ్‌ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం సఖి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం ద్వారా ఇప్పటి వరకు ఎన్ని గృహహింసకి గురైన మహిళలకి సంబందించిన కేస్‌లు నమోదు అయినాయని ఎంత మందికి న్యాయ సలహాలు అందించారో సిబ్బంది ద్వారా తెలుసుకొని రిజిస్టర్‌ని పరిశీలించారు. హెల్ప్ లైన్ నెంబర్ 181ద్వారా ఇప్పటి వరకు 1062 కాల్స్ రాగా 197 కేస్‌లు నమోదు చేయటం జరిగిందని, 148 కేస్‌లు



పరిష్కరించామని మిగిలిన 49 కేసులు వివిధ దశలలో విచారణ చేయటం జరుగుతుందని సిబ్బంది తెలిపారు. అలాగే సఖి కేంద్రం ద్వారా 1288 కేస్‌లు నమోదు అవ్వగా 981 కేసులు పరిష్కరించటం జరిగిందని 307 కేసులు వివిధ దశలలో విచారణలో ఉన్నాయని పేర్కొన్నారు. సఖి కేంద్రానికి వివిధ కారణాలతో వచ్చే మహిళలకి స్కిల్ సెంటర్ ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వేణు మాధవ్, ఎస్‌వి కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేష్‌లు, సఖి కేంద్రం పరిపాలన అధికారి శైలజ, కేస్ వర్కర్ సుజాత, పారామెడికల్ సిబ్బంది మానస ఉన్నారు.

రామస్వామి గట్టు వద్ద ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం




నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని రామస్వామిగట్టు వద్ద సింగల్ బెడ్ రూమ్ ఆదర్శ కాలనీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇప్పటివరకు 65 శాతం పైగా పనులు పూర్తి కావస్తున్నాయని పనులను సమీక్షిస్తున్న సంబంధిత అధికారి తెలియజేశారు. ఫిబ్రవరి 2025 నాటికి పనులు 100 శాతం పూర్తికానున్నాయి. ఆదర్శ కాలనీలో 20,160 ఇండ్లు నిర్మిస్తున్నారు. జి ప్లస్ వన్ పద్ధతిలో నిర్మాణం జరుగుతున్నాయి. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 2014 జనవరిలో రూ.34.60 కోట్లతో ఈ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. అనంతరం నిధులు కేటాయించకపోవడంతో 2014 సెప్టెంబర్‌లో పనులు నిలిపివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోంచి పోగానే బడ్జెట్ కేటాయింపులు లేక పదేండ్లు ఇండ్ల నిర్మాణాలు పూర్తిగా నిలిచిపోయాయి. తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రెవెన్యూ హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆదర్శ కాలనీకి తీసుకొని వచ్చి నిధులు లేక ఇండ్ల నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయిన విషయం ఆయన దృష్టికి తీసుకెళ్లి ఇండ్ల సంపూర్తికి రూ.74.80 కోట్ల నిధులు మంజూరు చేయించారు. వెంటనే పనులు ప్రారంభించారు. ఇప్పటివరకు 900 ఇండ్లను పూర్తి చేశారు. మరో 200 ఇండ్లకు ప్లాస్టరింగ్ పనులు పూర్తి చేశారు. మిగిలిన 1,100 ఇండ్లు వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయి. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇప్పటికే ఆదర్శ కాలనీ అని మూడుసార్లు స్వయంగా వచ్చి పరిశీలించి పనులు వేగవంతం చేయాలని గుత్తేదారులకు సూచన చేశాడు. మొత్తం ఇండ్లు పూర్తి కావడానికి మరి కొంత సమయం తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే కాలనీలో ప్రధాన రహదారుల నిర్మాణ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి అదేవిధంగా విద్యుత్తు మంచినీరు సరఫరాకు కూడా పనలు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయినట్లయితే పట్టణంలో నీరుపేదలకు సొంతింటి కల నెరవేరునుంది. గత పది సంవత్సరాలుగా ఇండ్లపై ఆశలు పెట్టుకున్న పేదల కలలు నెరవేరే సమయం సమీపంలోనే ఉంది. ఈ ఇండ్లను ఇండ్లు లేని వారికి మరియు పేదలకు ఇవ్వాలని ఇప్పటికే ఒక కమిటీని కూడా వేశారు. కమిటీ ద్వారా పేదలను ఎంపిక చేసి పట్టణంలో ఇండ్లులేని పేదలకు ఇళ్లను కేటాయించే అవకాశం ఉంది. రాజకీయాలకతీతంగా పేదలకు ఇండ్లను ఇవ్వాలని ఆ విధంగా ఇచ్చినట్లయితేనే ఈ పథకం యొక్క లక్ష్యం నెరవేరుతుంది. పేదలకు మేలు జరుగుతుంది. లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా నిర్వహించాలని ఎటువంటి అవకతవకలకు రాజకీయాలకు ఆస్కారం ఇవ్వకుండా ఎంపిక చేయాలని అర్హులైన వారు కోరుతున్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి బీసీలకు దక్కేనా ?

- మండలాలు ఏర్పడిన నాటి నుండి ఓసీలకే అధ్యక్ష పదవి
- 40 ఏండ్లలో ముగ్గురు అధ్యక్షులూ ఉన్నత సామాజికవర్గం వారే
- అధిక జనాభా ఉన్న తమకూ అవకాశం ఇవ్వాలని బీసీల డిమాండ్

నవతెలంగాణ-నూతనకల్



జనాభాలో అధికశాతం ఉన్న బీసీలకు కాంగ్రెస్ అధ్యక్ష పదవుల కేటాయింపులో మాత్రం తీవ్ర వివక్ష ఎదుర్కోవాల్సి వస్తోంది. గత 40 ఏండ్లుగా కాంగ్రెస్ నూతనకల్ మండల అధ్యక్ష పదవి బీసీలకు అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. బీసీల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ అనేక సార్లు బహిరంగసభల్లో పేర్కొన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు ప్రాధాన్యత ఇస్తూ గత ప్రభుత్వం కన్నా కాంగ్రెస్ పార్టీలో బీసీ శాసనసభ సభ్యులు అధికంగా ఉన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా సామాజిక ఆర్థిక కుల గణ పేరుతో రాష్ట్రంలో బీసీ కులగణన జరుగుతోంది. దీని ద్వారా బీసీలకు రిజర్వేషన్లలో అన్ని రంగాలలో తమ వాటా ప్రజాప్రతినిధుల స్థానాలు, రాజకీయ పదవులు, వచ్చి బీసీల సమగ్ర అభివృద్ధి కోసం తోడ్పడతాయని కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నాయకుల అభిప్రాయం.

కానీ మండంలంలో నాడు సమితిల నుండి నేటి మండలాల వరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఓసీ సామాజిక వర్గానికి చెందిన వారే కొనసాగించడం పట్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని పార్టీలోని బీసీ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత నాగారం సమితి అధ్యక్షుడిగా అనంతరం తుంగతుర్తి సమితి అధ్యక్షునిగా ఉన్నత సామాజిక వర్గమే కొనసాగింది. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముగ్గురు కూడా ఉన్నత సామాజిక వర్గానికి చెందిన వారే కొనసాగుతూ బీసీ సామాజిక వర్గాన్ని రాజకీయంగా అణగదొక్కుతున్నారనే విమర్శలూ ఉన్నాయి. బీసీలు పార్టీ జెండాలు మొయ్యటానికి సభలు సమావేశాలు, ర్యాలీలో, ధర్నాలలో పాల్గొనడానికి ఓట్లు వేపి ఇతర సామాజిక వర్గం వారిని ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవడానికి మాత్రమే ఉపయోగపడుతున్నారు. ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్ తప్ప ఈ పార్టీలో బీసీలకు అవకాశం కల్పించటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రేపు జరిగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఎన్నికలలో అత్యధిక జనాభా ఉన్న బీసీలలో ఉన్నత విద్యను అభ్యసించి, పార్టీపై సమగ్ర విషయ పరిజ్ఞానం కలిగి ఉండి, దశాబ్దం కాలం నుండి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ నియోజకవర్గంలో 15 సంవత్సరాలు పార్టీ అధికారం కోల్పోయినా కూడా అనేక రాజకీయ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ బీసీలను ఐక్యపరుస్తూ పార్టీని బలోపేతం చేస్తున్న బీసీ నాయకులకు పార్టీ పదవి ఇచ్చి బీసీలను గౌరవించాలని, బీసీలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు పార్టీ అధినేతలను డిమాండ్ చేస్తున్నారు.

రాష్ట్ర సరిహద్దులో చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేయాలి

- అడిషనల్ కలెక్టర్ పి.రాంబాబు



నవతెలంగాణ-కోదాడరూరల్

ఆంధ్ర నుండి తెలంగాణకు ధాన్యం రాకుండా బార్డర్‌లో రెండు వారాలపాటు చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలి అని అడిషనల్ కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. మంగళవారం అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో అక్రమంగా లారీల్లో ధాన్యాన్ని ఆంధ్ర నుంచి తెలంగాణకి వస్తున్నాయని ఇక్కడ ఆంధ్రకు బార్డర్‌లో ఉన్న గొండ్రియల గ్రామంలో రెండు వారాలు పాటు చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని సివిల్ సప్లై రాజేశ్వరరావుతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. పోలీస్ డిపార్ట్మెంట్, రెవిన్యూ డిపార్ట్మెంట్ రెండు బృందాలుగా ఏర్పడి ఈ చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అన్నారు. అనంతరం గ్రామ రైతులతో మాట్లాడి అక్రమంగా వస్తున్న లారీల గురించి అడిగి తెలుసుకున్నారు.గొండ్రియాల గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ హైస్కూలను, అంగన్వాడి కేంద్రాన్ని సివిల్ సప్లై రాజేశ్వరరావుతో కలిసి మధ్యాహ్న భోజనం ఎలా ఉందని విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఆర్డీఓ సూర్యనారాయణ, కోదాడ ఎమ్మార్వో వాజిద్ అలీ, అనంతగిరి ఎమ్మార్వో హిమబిందు, అనంతగిరి ఎస్సై అనిల్ కుమార్ పాల్గొన్నారు.

నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు

- ఫస్ట్‌ఎయిడ్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి



నవ తెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలో ప్రధమ చికిత్స కు మించి చికిత్సలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కోటచలం అన్నారు. మంగళవారం స్థానిక సలీం ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫస్ట్ ఎయిడ్ సెంటర్లో నిబంధనలను ఉల్లంఘించి వైద్యము చేయరాదని పేర్కొన్నారు. ప్రథమ చికిత్స సెంటర్లో ప్రధమ చికిత్స మాత్రమే నిర్వహించాలని ప్రధమ చికిత్స నిర్వహకులు తమ పరిధిని మించి ఇతర పరీక్షలు, వైద్యం నిర్వహించరాదని ఒకవేళ పరిమితిని మించి వైద్యం చేస్తే శాఖలోని చట్టం పరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందనన్నారు. నిబంధనలను ఉల్లగించినట్లయితే ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చంద్రశేఖర్, డా. జయ మనోహరి, యస్ఓ వీరయ్య ఏయస్.ఓ మత్స్యగిరి పాల్గొనారు.

జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్



నవతెలంగాణ-కోదాడ టౌన్

కోదాడ పట్టణంలోని సీసీ రెడ్డి పాఠశాలలో 19, 20 తేదీలలో జరిగే సూర్యాపేట జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన(సైన్స్ ఫెయిర్) ను విజయవంతం చేయాలని జిల్లా విద్యాధికారి అశోక్ తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలోని సిసి రెడ్డి పాఠశాల ఆడిటోరియంలో ఎంఈఓలు, జిహెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులతో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు 23 కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వహించి సైన్స్ ఫెయిర్ విజయవంతవానికి కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి లాం దేవరాజ్,కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్,సూర్యాపేట మండల విద్యాధికారి ఎస్ శ్రీనివాసరావు,వివిధ కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లు పాల్గొన్నారు.

కళాకారుడు వెంకటేశ్వర్లుకు సన్మానం

నవతెలంగాణ-హుజూర్ నగర్



40 ఏండ్లుగా పాటలు నాటకాలు ప్రదర్శిస్తూ ప్రజల మెప్పు పొందుతూ జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని 96 అవార్డులు గెలుచుకున్న కళాకారుడు గొప్ప బోయిన వెంకటేశ్వర్లును మంగళవారం సుధా బ్యాంకు చైర్మన్ పెద్దిరెడ్డి సన్మానించారు. ఈ నెల సూర్యాపేటలో జరిగిన ఘంటసాల 102 వ జయంతి కార్యక్రమంలో పాల్గొని అవార్డును గెలుచుకున్నాడు జడ్జిలు నాగవల్లి ప్రభాకర్ దేవులపల్లి ప్రశాంతి చకిలం కవిత న్యాయ నేతలుగా ఉన్నారు. గోపబోయిన వెంకటేశ్వర్లు విజేతగా ప్రకటించారు ఈ సందర్భంగా పలువురు కళాకారులు మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అంతరించిపోతున్న కళలను కాపాడుకోవడానికి నాటక సమాజానికి కళా సంస్థలకు కళాకారులకు నిధులు వెచ్చిస్తూ వారిని ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కళాకారులు ఆకుల రాము చెప్పిడి బిక్షం అల్వాల రవి వేముల వెంకటేశ్వర్లు బాచి మంచి వెంకటేశ్వర్లు జొన్నలగడ్డ గోవిందు గొట్టేముక్కుల రాము భద్రాచలం జయ నవీన్ పాల్గొన్నారు.

వర్తక వ్యాపార సంఘం ఎన్నిక

నవతెలంగాణ-వలిగొండ



మండల కేంద్రంలో వలిగొండ పట్టణ వర్తక వ్యాపార సముదాయ సంఘాన్ని మంగళవారం ఎన్నుకున్నారు.నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘానికి అధ్యక్షులుగా బెలిదే శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా వంగరి రమేష్, కోశాధికారిగా గజ్జల అమరేందర్‌ను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కొండపర్తి బాలచారిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పిశెట్టి సంతోష్,మొలుగు రవి, రచ్చ శ్రీనివాస్, గంజి నారాయణ ,గంజి బాలనర్సింహ, పలుసం ధనుజయ్య, చంద్రగిరి, అరుణ్, బుగ్గ ఉదయ్, బత్తినిఅరుణ్ , గంజి వెంకటేశం, దాసోజు వెంకటాచారి, నామాల జగన్, భోగ రవి,రేగూరి అమరేందర్, ఆదిములం గోపి, సోమేశ్, కీర్తి, వెంకటేశ్, దొంత శ్యామ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పర్యవేక్షణ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం చొల్లేరు మంగళవారం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడీవో నవీన్‌కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్, క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్సాహభరితంగా ముగిసిన సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మూడు రోజులుగా అట్టహాసంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో రోడ్ల అంజయ్యనగర్, సీతారాం ఏచూరి ప్రాంగణంలో మహాసభలు మంగళవారం ముగిశాయి. మహాసభల ప్రారంభం రోజైనా 15న వలిగొండరోడ్డులోని హెచ్ఎండీఏ వెంచర్ నుండి వేలాదిమంది కార్యకర్తలు,రెడ్ షర్ట్ వాలంటీర్లు భారీ ప్రదర్శన నిర్వహించారు. సాయంత్రం బస్టాండ్ ప్రాంగణంలో జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అధ్యక్షతన నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ. రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి ఉత్సాహభరితమైన ఉపన్యాసం ఇచ్చి కార్యకర్తలను ఉత్తేజపరిచారు.రెండవరోజు సోమవారం నిర్వహించిన ప్రతినిధుల మహాసభను కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు జెండా ఎగురవేసి ప్రారంభించారు.సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పార్టీ నిర్మాణం, కర్తవ్యాలపై ప్రారంభ ఉపన్యాసం చేశారు. అనంతరం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర రాజకీయాలు, ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు కమ్యూనిస్టు పార్టీలో అనుసరించాల్సిన వర్గ పోరాట పంథాలను వివరించారు. మూడవ రోజైన మంగళవారం ప్రతినిధుల సభలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్,ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి కేంద్ర రాష్ట్ర రాజకీయాలు ప్రపంచ పరిణామాలు, ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులకు పెరుగుతున్న ఆదరణపై ఉపన్యసించారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.దీంతో మహాసభలు ముగిశాయి.

మహాసభల్లో చేసిన తీర్మానాలివే..

మహాసభలో 21 రకాల తీర్మానాలను మహాసభ ఆమోదం తెలిపిందని నూతన కార్యదర్శి ఎండి.జహంగీం తీర్మాన కాపీలను సభలో ప్రవేశపెట్టారు

- మూసీ ప్రక్షాళన ద్వారా కాల్వల స్థిరీకరణ,పిలాయిపల్లి,ధర్మారెడ్డిపల్లి,భీమ లింగం కత్వ, బునాదిగాని కాలువ ,ఆసిఫ్ నహర్ కాలువలను నిర్మాణం చేసి వాడుకలోకి తీసుకురావాలి.
-రామన్నపేట మండలంలో నిర్మించే ఆదాని అంబుజా సిమెంట్‌ను వ్యతిరేకించాలి
-చౌటుప్పల్ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి
-త్రిబుల్ఆర్ రోడ్‌లో భూములు కోల్పోతున్న బాధితులకు ఎకరాకు రూ.4 కోట్ల నష్టపరిహారం ఇవ్వాలి.
-రాచకొండ భూములను రక్షించాలి,గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలి.
-డిండి ఎత్తిపోతల పథకాన్ని తక్షణమే పూర్తి చేసి మునుగోడు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.
- కనీస వేతనం 26 వేలకు పెంచి అమలు చేయాలి

భవిష్యత్తు సోషలిజానిదే..

- మోడీ మతతత్వం, ఉన్మాదాన్ని ప్రజలు గమనిస్తున్నారు
- ఎర్రజెండానే ఏకైక మార్గం
- అంకుటిత దీక్షతో ముందుకు సాగాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

రానున్న భవిష్యత్తు ఎర్రజెండా పార్టీల దేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు.చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎస్ఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించిన తృతీయ మహాసభల మూడో రోజు అయిన బుధవారం ఆయన మాట్లాడారు.నరేంద్ర మోడీ మతతత్వం, ఉన్మాదాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. బీజేపీ నిజస్వరూపం బయటపడిందన్నారు. రైతాంగ పోరాటంతో వెనకకి తగ్గిన మూడు నల్ల చట్టాలను తిరిగి దొడ్డిదారిన తెచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయన్నారు.చావుతప్పి కన్ను లొట్టతప్పినట్టు నితీష్ కుమార్, చంద్రబాబుసహాయంతో మూడోసారి అధికారం చేపట్టారన్నారు. రామజన్మ భూమి అయినా అయోధ్యలోనే బిజెపిని చిత్తుగా ఓడించారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టులకు ఆదరణ పెరుగు తుందన్నారు.కార్మిక, కర్షక పోరాటాలు ముందుకొస్తు న్నాయన్నారు.దెబ్బతిన్న సోవియట్ యూనియన్ దేశం తిరిగి గుణపాఠం నేర్చుకుంటుందన్నారు. ప్రపంచంలో యుద్ధ వాతావరణం నెలకొందన్నారు. ఉక్రెయిన్-రష్యాకు యుద్ధం జరగబట్టి 100 రోజులు పూర్తయ్యిందన్నారు.ఇజ్రాయిల్- పాలస్తీనాకు యుద్ధం జరగాబట్టి ఒక సంవత్సరం దాటిందన్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిలబడే శక్తి కేవలం కమ్యూనిస్టులకే ఉందన్నారు.ఏ దేశంలో ఆర్థికమాంద్యం ఏర్పడ్డ ఆ దేశ ప్రజలకు కమ్యూనిస్టులే గుర్తుకొస్తున్నారన్నారు.శ్రీలంక, ఫ్రాన్స్ అందుకు నిదర్శనమన్నారు.నిర్బంధాలు ఎదుర్కొంటూనే ప్రజాపోరాటాలతో ప్రజలకు దగ్గర అవ్వాలన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలన్నారు.ఇప్పటికే యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా ఉద్యమాల్లో ముందుందన్నారు.జిల్లా మహాసభలో క్రమశిక్షణ,జయప్రదంగా నిర్వహించారన్నారు.అందుకు జిల్లా నాయకత్వాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్, రాష్ట కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, పైళ్ళ ఆశయ్య, సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి దాసరి పాండు, మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీసభ్యులు కృష్ణారెడ్డి, ఎండి పాషా, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, మండల కార్యదర్శి గంగాదేవిసైదులు, పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలకు నాణ్యమైన మధ్యాహ్న బియ్యం సరఫరా చేయాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన, శుభ్రమైన మధ్యాహ్న భోజన బియ్యం సరఫరా చేయాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్ జిల్లా, రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుగులు పట్టిన బియ్యం వండి పెట్టడం వలన విద్యార్థులకు కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు అవుతాయని, ఇతర జీర్ణ వ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. బడికి వచ్చే పేదపిల్లలకు పౌష్టికాహారం అందితే వారు ఆరోగ్యంగా ఉండి విద్యాభ్యాసంలో ముందు ంటారన్నారు.సరఫరా చేసే 50 కిలోల బియ్యం బస్తాలో తక్కువ బియ్యం ఉంటున్నాయన్నారు. బస్తాకు రూ.20 చొప్పున హమాలీ వసూలు చేస్తున్నారని, మరీ పాత, సరిగ్గా నిల్వ చేయని, పురుగులు పట్టిన బియ్యాన్ని పంపించొద్దన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, పెరిగిన రేట్ల కనుగుణంగా యూనిట్ కాస్టు, గుడ్డు ధర చెల్లింపులు పెంచాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అనిల్‌కుమార్, రామన్నపేట మండల ప్రధాన కార్యదర్శి మంకాల కుమారస్వామి, సీనియర్ నాయకులు పల్లె మోహన్ రెడ్డి, సోమిరెడ్డి, కట్ట కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



ముస్లిం సోదరులు అయ్యప్పలకు అన్నదానం

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

అయ్యప్పస్వామి దీక్ష లో ఉన్న స్వాములకు మంగళవారం మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయ సన్నిధిలో మండలకేంద్రానికి చెందిన ముస్లిం సోదరులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో గురుస్వాములు రమేష్,పాండు, ప్రశాంత్,వెంకన్నముస్లింసోదరులు అజీమ్, అఫ్జల్,జమాల్,షానూర్,జహంగీర్,వసీం,అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మండలంలో సామాజిక తనిఖీలు

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

2023 -24 ఆర్థిక సంవత్సరంలో మండలంలో రూ.3.36 కోట్ల నిధు లతో జరిగిన ఉపాధి పనులపై నేటి నుంచి గ్రామాలలో సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాములునాయక్ తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి పనులపై సామాజికతనిఖీ నిర్వహణనిమిత్తం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఉపాధిపనుల వివరాలను సామాజికతనిఖీ బృందానికి తెలియజేసి సహకరించాలన్నారు.ఈ సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీఓ లోకేశ్వర్‌రెడ్డి, ఏపీఓ రమేష్, సామాజిక తనిఖీ ఎస్ఆర్‌పీ గంగరాజు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మ్యాథమెటిక్స్ జిల్లా స్థాయి టెస్టులు మొదటి ర్యాంక్ సాధించిన అందే ప్రసాద్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నందనం గ్రామానికి చెందిన అందే ప్రసాద్ తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం నిర్వహించిన జిల్లా పోటీలలో మొదటి స్థానం సంపాదించాడు. కాగా అందే ప్రసాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాగోల్ విద్యను అభ్యసిస్తున్నాడు.ఈ సందర్భంగా భువనగిరి మండల ఆదర్శ రైతుల అధ్యక్షుడు మొలుగు లక్ష్మయ్య అందే ప్రసాద్ విద్యార్థిని ఘనంగా సత్కరించి, వారి యొక్క కుటుంబ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ జిల్లా స్థాయిలో నందనం పేరు ప్రతిష్టలు తేవడం సంతోషకరమని తెలిపారు.ప్రయివేట్ చదివి తల్లిదండ్రులకు అధిక ఫీజు భారం కాకూడదనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాల లో మొదటి స్థానం సంపాదించారన్నారు. ఇంకా ఉన్నతమైన చదువులుచదివి నందనం గ్రామానికి పేరు ప్రతిష్టలు చేస్తాడన్నారు.ఈ కార్యక్రమంలో మామిడి ప్రతాప్‌రెడ్డి, అందే కృష్ణ అందే సుభద్ర పాల్గొన్నారు.



ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగుల, విద్యారంగ సమస్యలు పరిష్క రించాలని అసెంబ్లీ ముట్టడి సందర్భంగా అక్రమ అరెస్టులను ఖండించండి ప్రగతిశీల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడికుమార్ అన్నారు. యాదగిరిగుట్ట మండలం కాచారంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ నన్ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. హక్కులు అడిగితే అణిచివేయడం ప్రజా పాలనా? అని ప్రశ్నించారు. చలో అసెంబ్లీని విఫలం చేయడానికి పోలీసులు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తు అరెస్టులు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా పాలన అంటే తెలంగాణలో నిరసనలు తెలిపే హక్కు కూడా లేదా అని ప్రశ్నించ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన పీవైఎల్,పీడీఎస్‌యూ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత


నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని పహిల్వాన్‌పురంకు చెందిన బండారి శ్రీరాములు ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలుకావడంతో అదే గ్రామానికి చెందిన ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి మంగళవారం ఆస్పత్రికి వెళ్లి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. వారికి రూ.20 వేలఆర్థికసాయం అందజేశారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలను అధిగమించాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలను అధిగమించాలని హెల్ప్‌కు చెందిన అనిల్, సోమేశ్వరి, రమేష్ విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. హెల్ప్ ఆధ్వర్యంలో మంగళవారం.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు పరీక్షలను ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మెడిటేషన్ ద్వారా ఏకాగ్రతను పెంచు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.సురేష్‌రెడ్డి, విద్యార్థుల కౌన్సిలర్ సంతోష్‌కుమార్, ఎన్ఎస్ఎస్ కార్యక్రమం అధికారులు సాయివర్ధన్, జ్యోతి, అధ్యాపకులు రాజేశ్వరమ్మ,శివశంకర్,వెంకట్‌రెడ్డి, వెంకటేశం, మంజుల, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



రేణిగుంటలో రైతులకు అవగాహన

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రేణికుంట గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారిణి పద్మజ మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. యాసంగి పంట, విత్తనాలు, కలుపు యాజమాన్యం, బయోఫర్టిలైజర్ వల్ల కలిగే లాభాలను వివరించారు. దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

18 నుంచి 24 వరకు జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాలు జరపాలి

- వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేశ్

నవతెలంగాణ-భువనగిరి



వినియోగదారుల న్యాయపాలన విచారణలకు వర్చువల్ విచారణలు, డిజిటల్ సౌలభ్యం అనే థీమ్ ప్రచార అంశంగా డిసెంబర్ 18 నుండి 24 వరకు జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాలు జరపాలని వినియోగదారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు.వినియోగదారుల హక్కులు, భాద్యతలు, రక్షణ తదితర అంశాలపై పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహనాసదస్సులు, సమావేశాలను, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సహకారంతో, వినియోగదారుల సంఘాలు, కంజ్యూమర్స్ క్లబ్స్‌ల ఆద్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి సంవత్సరం డిసెంబరు 24న నిర్వహించే జాతీయ వినియోగ దారుల హక్కుల దినోత్సవంలో అధిక సంఖ్యలో ప్రజలు, వినియోగదారులు పాల్గొనాలని కోరారు.

కేసులు ఎత్తేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

రాష్ట్రంలోని కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల రైతులపై అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలి, రైతులను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని బీఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని సింగారం గ్రామంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు బీసుచందర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం లగచర్ల గ్రామంలో ఏర్పాటు చేయాలనుకున్న ఫార్మా కంపెనీని వ్యతిరేకంగా పోరాడిన రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి జైళ్లలో నిర్బంధించి రైతులకు బేడీలు వేసి అవమానించడం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ మండల అధ్యక్షుడు భాషబోయిన ఉప్పలయ్యసెక్రెటరీ జనరల్ పంజాల వెంకటేశ్‌గౌడ్ మాజీ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్



భువనగిరిలో..

ప్రధాన కార్యదర్శులు గజ్జెల్లి శంకర్, అబ్బ సాయిలు పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ, బీఆర్ఎస్వీ అధ్యక్షులు చుంచు నాగరాజు,మాజీ సర్పంచులు కోల సత్తయ్యగౌడ్, కొడిమాల యాదగిరిగౌడ్, పెండెం పురుషోత్తం మండల నాయకులు సత్య నారాయణ, విజయ్, శ్రీహరి, లక్ష్మీనారాయణ, రాములు,ఎండి రషీద్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : తెలంగాణ రాష్ట్రంలో రైతన్నల పై జరుగుతున్న అరాచకాలను, అణిచివేతల నుంచి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అరాచకాల నుంచి లగచర్ల రైతన్నలను కాపాడాలని బీఆర్ఎస్ నాయకులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య పట్టణ అధ్యక్షులు పాపట్ల నరహరి మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోందన్నారు.రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మదర్‌డెయిరీ మాజీ చైర్మెన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ బూడిద సురేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, నాయకులు మిట్ట వెంకటయ్య , గడ్డం చంద్రం, బండరామస్వామి, అరే శ్రీధర్, పాండవుల భాస్కర్, బండి వాసు, గుణగంటి బాబురావు, దావూద్, సీస నర్సింహులు, చిరంజీవి, వాసం రమేష్, క్రాంతి,ఆకుల శేఖర్, కన్నప్ప, రాజు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

భువనగిరికలెక్టరేట్ : లగచర్ల రైతులు అక్రమంగా కేసులు పెట్టి , థర్డ్ డిగ్రీ ఉపయోగించారని, జైలులో నిర్బంధించడానికి నిరసిస్తూ బి ఆర్ ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి తో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, భువనగిరి సింగిల్ విండోమాజీ చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టరు ర్యాకల శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మాజీ మండల కన్వీనర్ కంచి మల్లయ్య, పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, మండల అధ్యక్షుడు జనగాం పాండు పాల్గొన్నారు.



ఆలేరులో..

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి క సింగిల్ విండో అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, కౌన్సిలర్ మల్లారెడ్డి, పాటు ఆ పార్టీ నేతలు సుధాకర్‌రెడ్డి, కే. అంజమ్మ బాలనర్సింహ, గుడిగంటి మల్లేష్‌గౌడ్, కే.సుధాకర్‌రెడ్డి, మాధవరెడ్డి, జి.ప్రభాకర్, ఎం.మహేష్, ఎం. బాల్ చంద్రం, సుదర్శన్, సి.హెచ్ కిరణ్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం :మండలంలోని మల్యాల గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ బాలనరసింహ,ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి,ఉపసర్పంచ్ జూపల్లి భరత్, నాయకులు మల్లారెడ్డి,కట్ట శ్రీకాంత్, ఉపేందర్, నాగేష్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: లగచర్ల పేద గిరిజన, దళిత రైతులని వెంటనే బేషరత్తుగా జైలు నుండి విడుదల చేయాలని, కేసులు ఉప సంహరించుకోవాలని ప్రభుత్వ మాజీ విఫ్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు.మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో, ఆలేరు పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి వినపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ శంకరయ్య, పీఎసీఎస్ చైర్మన్ మొదలైన మల్లేశం, వైస్ చైర్మన్ చంద్రకళ మురహరి, టిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ ,పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్ , కౌన్సిలర్లు బేతి రాములు ,క%శీ%దుల శ్రీకాంత్, మాజీ ఎంపీపీ కృసగల అనసూయ,మాజీ సర్పంచ్ లు చింత కింది మురళి,ఏసిరెడ్డి మహేందర్ రెడ్డి ,అయిలి కృష్ణ ,పూల శ్రవణ్ , పంతం కృష్ణ, జింకల రామకృష్ణ. జూకంటి ఉప్పలయ్య పాల్గొన్నారు.

రాజపేట: మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి మండల కేంద్రంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం మండల పార్టీ సెక్రటరీ జనరల్ భాస్కర్ గౌడ్, గుంటి మధుసుధన్ రెడ్డి, ఎర్ర గోకులజస్వంత్, మేక వెంకటేశ్వర్ రెడ్డి, బిళ్ళకుదురు రాజు, భోగ హరినాథ్, గొడుగు రాజు,చింతలకోటయ్య పాండవుల బిక్షపతి, ఎర గోకుల కృష్ణ చింతల దాసు, చింతల రాజు, వరిమడ్ల బాలకృష్ణ, కరే కనకయ్య రాగిర్ కుమారు గౌడ్, భీమనపల్లి మనోహర్, వైకుంఠం, యామ జగదీష్,, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

జీపీ కార్మికుల అక్రమ అరెస్టు

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద చేపట్టిన ధర్నాకు మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న కార్మికులు వెళ్లకుండా మంగళవారం స్థానిక పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జిల్లా నాయకులు నోముల స్వామి, మండల అధ్యక్షులు ,కూరెళ్ళ కిష్టయ్య మాట్లాడారు.కార్మికులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా నిర్వహించే ధర్నాకు వెళ్లకుండా అక్రమంగా అరెస్టు చేయడం ప్రభుత్వ దుర్మార్గమైన చర్యకు పాల్పడుతుందని విమర్శించారు.గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 20 నుంచి ఎప్పుడైనా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. అరెస్టయిన వారిలో జ్ఞానేశ్వర్, లక్ష్మయ్య, శ్రీను, అంజయ్య, మారమ్మ, పద్మ నర్సింహ, సాయి తదితరులు ఉన్నారు.



ఆత్మకూరుఎంలో..

ఆలేరుటౌన్: జీపీ కార్మికుల అక్రమ అరెస్టులను ఖండించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్ అన్నారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని, ఈ ఎస్ ఐ, పీ ఎఫ్ తదితర చట్టబద్ధ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేస్తూ, గ్రామ పంచాయతీ రాష్ట్ర జే ఏ సీ పిలుపు మేరకు డిశంబర్ 17 న ఛలో ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు బయలుదేరిన గ్రామ పంచాయతీ వర్కర్స్ తో పాటు ,కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లలో కూర్చోబెట్టడాన్ని మండల కేంద్రంలో మంగళవారం ఆయన ఖండించారు.గ్రామ పంచాయతీ వర్కర్స్ రాష్ట్ర వ్యాప్త ధర్నాకు జేఏసీ నాయకులు ముందుగానే పోలీస్ అనుమతి తీసుకున్నప్పటికీ కాంగ్రెస్ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ అక్రమ అరెస్టులు చేయడం కార్మిక వ్యతిరేక చర్యలో భాగమేనని స్పష్టం చేశారు.

హాస్పిటల్‌లో మంచినీటి వాటర్‌ఫిల్టర్ ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్‌లో పేషెంట్ల సౌకర్యార్థం మంచినీటి వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతూ హాస్పిటల్ తనిఖీకి వచ్చినా కలెక్టర్ హనుమంతరావుకు మంగళవారం సామాజిక కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్‌కు వచ్చిన రోగులు మంచినీరు అందుబాటులో లేకపోవడంతో బయట డబ్బులు పెట్టి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిం దన్నారు. మంచినీటి వసతి కల్పించాలని కోరారు. సాను కూలంగా స్పందించిన కలెక్టర్ మిషన్ భగీరథ అధికారులను పిలిపించి మాట్లాడారు.తక్షణమే మిషన్ భగీరథ వాటర్ సప్లై కల్పించాలని ఆదేశించారు.వినతిపత్రం అందజేసిన వారిలో సామాజిక కార్యకర్తలు నోముల యాదగిరి, డాక్టర్ కురుమెటి నవీన్‌కుమార్, మేడి రాజు, ఎర్ర నరేష్ తదితరులు ఉన్నారు.



త్వరలో నూతన మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రామన్నపేట

అన్ని గ్రామాలలో బీజేపీ బూత్ కమిటీలు ఏర్పాటు పూర్తయ్యిందని, త్వరలో మండల కమిటీలను ఏర్పాటు చేస్తామని నల్గొండ జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి పార్టీ సాధారణ సభ్యత నమోదు కార్యక్రమాన్ని విదంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, బీజేపీ మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బండ మధుకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం మందనపల్లి గ్రామానికి చెందిన కర్రే స్వామి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో మంగళవారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ సీనియర్ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | డిసెంబర్ 18, 2024 | www.navatelangana.com

వేద పరీక్షలో లక్ష్మీ వైష్ణవ శర్మ ఉత్తమ ప్రతిభ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన సుద్దాల లక్ష్మీ వైష్ణవ శర్మ తిరుమల తిరుపతిలో నిర్వహించిన శ్రీ త్రైత కృష్ణ యజుర్వేద వేద పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఆంధ్రప్రదేశ్ , తమిళనాడు, తెలంగాణ రాష్ట్రల వ్యాప్తంగా వేద విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. వేద పండితులు రాఘవ శర్మ శిష్యరికంలో చదువుకొని అతి క్లిష్టమైన మూలం పరీక్షను అలవోకగా ముగ్గురు ఘన పార్టీలు నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. ఆ వేద పరీక్షలో మొదటి స్థానంలో అతి చిన్న వయసులో ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా కంచి స్వామి వారి చేతుల మీదుగా మూలం పట్టా ప్రదానం చేశారు.



శ్రీనివాసరావు చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్

టీఎస్‌యుటీఎఫ్ నాయకులు బచ్చుపల్లి శ్రీనివాసరావు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట లయన్స్ క్లబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

రెడ్డిపల్లి ప్రతిమ మృతికి సంతాపం

కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన రెడ్డిపల్లి సైదులు సతీమణి ప్రతిమ అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



ఆంధ్ర టు మిర్యాలగూడ

ఆంధ్ర నుంచి ఉమ్మడి నల్గొండ జిల్లా నల్గొండ, సూర్యాపేట జిల్లాలోని మిల్లులకు పెద్ద ఎత్తున ధాన్యం అక్రమంగా తరలివస్తుంది. తెలంగాణ ప్రభుత్వం సన్నారకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ప్రకటించడంతో వాటిని లబ్ధి పొందేందుకు వ్యాపారులు అక్రమ మార్గాన సన్నరకం ధాన్యాన్ని తరలిస్తున్నారు. ముఖ్యంగా ఆసియా ఖండంలోనే అత్యధికంగా మిర్యాలగూడలో రైస్ మిల్లులకు పెద్ద ఎత్తున ఆంధ్ర నుంచి ధాన్యం తరలిస్తున్నారు. వందలాదిగా ధాన్యం లారీలు సరిహద్దులు దాటి ఉమ్మడి నల్గొండ జిల్లాలోకి వస్తున్నాయి. తెలంగాణలో సన్నరకం ధాన్యానికి కింటాలుకు 2320 రూపాయలు మద్దతుతో పాటు రూ.500 బోనస్ వస్తునదంతో వ్యాపారులు ఆంధ్రప్రదేశ్‌లో రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆ ధాన్యాన్ని లారీల్లో తెలంగాణకు తరలించి ఇక్కడ రైతుల పేరిట విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళలో, తెల్లవారుజామున ధాన్యం తీసుకొస్తున్నారు. నల్గొండ సూర్యాపేట జిల్లాలోని మిర్యాలగూడ, హుజూర్‌నగర్ మిల్లులలో పెద్ద ఎత్తున ధాన్యం డంపు చేస్తున్నట్లు సమాచారం. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకను అరికట్టాల్సిన అధికారులు మామూళ్లకు అలవాటు పట్టడంతో పెద్ద ఎత్తున ధాన్యం తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చెక్ పోస్ట్ లేని ప్రాంతాల నుండి కూడా పెద్ద ఎత్తున ధాన్య తరలిస్తున్నట్లు సమాచారం.

- దొడ్డిదారులో ధాన్యం రాక
- సన్నధాన్యం బోనస్ కోసం ధాన్యం తరలింపు
- చెక్ పోస్టులో కొరవడిన నిఘా
- అడ్డుకునేందుకు అధికారులు చర్యలు


తనిఖీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆంధ్ర నుంచి తెలంగాణలోకి చెక్ పోస్ట్ లేని నాలుగు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ నాలుగు చెక్‌పోస్ట్‌లు సూర్యాపేట జిల్లాలోని కోదాడ, హుజూర్‌నగర్ నియోజవర్గాలలో ఉండడంతో అక్కడి నుంచి పెద్ద ఎత్తున ధాన్యం లారీలను తీసుకొస్తున్నట్లు సమాచారం. జగ్గయ్యపేట నుంచి కోదాడ మండలంలోని అన్నారానికి, అక్కడి నుండి కోదాడ మండలంలోని రెడ్లకుంట, కాపుగల్లు, గుడిబండ మీదుగా కోదాడ బైపాస్ రోడ్డుకు దాన్యం చేరవేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం భూదాడ మీదుగా సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రామాపురానికి అక్కడి నుండి మేళ్లచెరువుకు తరలిస్తున్నట్లు సమాచారం. జగ్గయ్యపేట నుంచి మక్తల్ మీదుగా సూర్యాపేట జిల్లాలోని చింతలపాలెం మండలం దొండపాడు మీదుగా పెద్ద ఎత్తున ధాన్యం తరలిస్తున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన అధికారులు గతంలోనే చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినప్పటికీ దాన్యం రాకను అరికట్టలేకపోయారు.

వందలాదిగా లారీలు అడ్డగింత

ఆంధ్ర నుంచి తెలంగాణకు ధాన్యం పెద్ద పెద్ద ఎత్తున వస్తున్ననంతో ప్రస్తుతం ఉన్న చెక్ పోస్ట్ ల వద్ద ధాన్యం వందలాదిగా లారీలను అడ్డగించారు. కోదాడ మండలం రామాపురం క్రాస్ రోడ్ వద్ద ఉన్న చెక్ పోస్ట్ వద్ద ఇప్పటివరకు 200 కు పైగా లారీలను అడ్డగించి వెనక్కి పంపించినట్లు అధికారులు తెలుపుతున్నారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాలో వాడపల్లి, నాగార్జునసాగర్, కోదాడ మండలం లో రామాపురం క్రాస్ రోడ్డు వద్ద అంతరాష్ట్ర చెక్పోస్టులు ఉన్నాయి. ఈ చెక్ పోస్ట్ ల వద్ద సిబ్బంది తక్కువగా ఉండడంతో రాత్రి వేళలో సిబ్బందిని మేనేజ్ చేసి లారీలకొద్దీ ధాన్యాన్ని తరలిస్తున్నట్లు సమాచారం. సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండలం మట్టపల్లి వద్ద కృష్ణా నదిపై ఉన్న బ్రిడ్జి మీదుగా హుజూర్నగర్ ధాన్యం తరలిస్తున్నారు.

చెక్ పోస్టుల వద్ద భారీ బందోబస్తు

ఆంధ్ర నుంచి ధాన్యం రాకుండా అరికట్టేందుకు అధికారులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖ,పౌర సరఫరా శాఖ అధికారులతో చెక్పోస్టుల వద్ద గస్తీ ఏర్పాటు చేశారు. లారీలు, ట్రాక్టర్లు లలో దాన్యం రాకుండా అడ్డుకొని వెనక్కి పంపిస్తున్నారు.దామరచర్ల మండలం వాడపల్లి చెక్‌పోస్ట్ వద్ద మంగళవారం రాత్రి అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఆంధ్ర నుంచి వస్తున్న 10 ధాన్యం లారీలను అడ్డుకొని వెనక్కి పంపించారు. రాష్ట్ర సరిహద్దు వద్ద గట్టి బందోబస్తు నిర్వహించాలని ఎట్టి పరిస్థితిలో దాన్యం రాకను అడ్డుకోవాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు అమలు చేయాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



ఎన్నికల సందర్భంగా వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ధర్మ బిక్షం భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం(బికేఎంయు అనుబంధం) జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశానికి హాజరై మాట్లాడారు. సమాజంలో ఆర్థికంగా సామాజికంగా అట్టడుగున ఉన్న వ్యవసాయ కార్మికులకు సరైన సహకారం ప్రభుత్వ నుంచి అందాల్సిఉందన్నారు. 50 ఏళ్ల దాటిన వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.5వేల పెన్షన్ అందించాలన్నారు. ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి 12 వేల రూపాయలు రెండు దఫాలుగా అందిస్తామని ప్రకటించారని, అలా కాకుండా ఒకే దఫాలో చెల్లించాలని ఆయన ప్రత్యేకంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేమిడాల రాజు అధ్యక్షత వహించగా జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం గౌరవాధ్యక్షుడు ఎండి ఎక్బాల్, స్టాలిన్,జడ వెంకన్న పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర నూతన కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం పాత కమిటీని రద్దుచేసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర నూతన కమిటీని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి ప్రకటించారు.మంగళవారం స్థానిక బ్రహ్మాండ్లపల్లి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ ఎన్నిక నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పిడమర్తి లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె యూసుఫ్ షరీఫ్, ఉపాధ్యక్షులుగా తండు దేవిక, ఆవుల అంజయ్య యాదవ్, మామిడి శోభన్ బాబు, రాష్ట్ర అధికార ప్రతినిధిగా లకపాక కృష్ణ, కార్యదర్శి గామేడబోయిన గంగయ్యలు ఎన్నికయ్యారు. అలాగే.. తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులుగా కోడి సైదులు యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె భారిఖాన్, ఉపాధ్యక్షులుగా ఎస్కే సయ్యద్, సారగండ్ల వెంకటమ్మ ,మామిడి శెట్టి అంజయ్య, కార్యదర్శిగా జలగం మధుకర్, అధికార ప్రతినిధిగా పులుగుజ్జు రామచంద్రయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.గోపిలు ఎన్నికయ్యారు.

హాస్టల్ విద్యార్థులకు కాటన్‌బ్రాంకెట్స్ అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళవారం న్లా కలెక్టర్ కార్యాలయంలో సుమారు 18 లక్షల 90 వేల విలువగల కాటన్ బ్రాంకేట్స్‌ను కలెక్టర్ హనుమంతరావు హాస్టల్ విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడతూ విద్యార్థులకు చలి తీవ్రత గురి కాకుండా ఇది ఎంతగానో ఉపయోగకారంగా వుంటాయన్నారు. 7500 విద్యార్థులకు బ్రాంకెట్స్ ఇచ్చినందుకు దివిస్ వారికి ధన్య వాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారయణ, బీసీ వెల్ఫేర్ అధికారి మాదయ్య, జిఎం బిజిసి రవీందర్, దివిస్ జనరల్ మేనెజర్ పి.సుధాకార్, లైజన్ ఆఫీసర్ బి.కిపోల్కనూర్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



యాదగిరిగుట్ట మండలం కాచారం, మాసాయిపేట, గౌరాయపల్లి మంగళవారం, ఎరువుల, విత్తనాల దుకాణాలను జిల్లా వ్యవసాయ సంచాలకులు బి.గోపాల్, మండల వ్యవసాయ అధికారి సుధారాణి తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్, ఈపీఓఎస్ మిషన్‌ను పరిశీలించారు. ప్రతిరోజు తప్పకుండా స్టాక్‌బోర్డులను రాయాలని సూచించారు.ఎరువులు తప్పకుండా ఎమ్మార్పీ ధరల మేరకు మాత్రమే అమ్మాలని అంతకు ఎక్కువగా అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం రైతు వేదికను సందర్శించి, రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శాంతినిర్మల, కళ్లెం జహంగీర్, యాకుబ్, రైతులు పాల్గొన్నారు.

పెన్షన్ ఉద్యోగుల హక్కు.. ప్రభుత్వ భిక్ష కాదు



- టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అది ప్రభుత్వ భిక్ష కాదని టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం యూటీఎఫ్ భవన్ లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెన్షన్ పొందే హక్కు కోసం పోరాటం చేసిన డి.యస్.నకారా స్మృత్యర్థం జాతీయ పెన్షనర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పెన్షనర్ల సీనియర్ నాయకులు పాదూరి విద్యాసాగర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని సీనియర్ పెన్షనర్లకు పలువురు కి శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1982 లో సుప్రీంకోర్టు డిసెంబర్ 17న పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అని అది ప్రభుత్వ బిక్ష కాదు అని తీర్పు చెప్పడం చారిత్రాత్మకమని ,ప్రపంచ బ్యాంకు అనుసరణలో నూతన ఆర్థిక సంస్కరణల ఫలితంగా పాత పెన్షన్ విధానంను దేశవ్యాప్తంగా 1 ఏప్రిల్ 2004 నుండి రద్దు చేసినారని , రాష్ట్రంలో ఒకటి సెప్టెంబర్ 2004 నుండి రద్దు చేశారని దాని స్థానంలో నూతన పెన్షన్ విధానం (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) అమలులోకి వచ్చిందన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నారని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 1 నాడు పెన్షన్ విద్రోహ దినంగా ధర్నాలు దీక్షలు చేస్తున్నారని అయినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. పాత పెన్షన్ విధానము అమలయ్యేంతవరకు నిరంతర పోరాటము చేయాల్సిన బాధ్యత అందరిపై ఉన్నందన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షులు నూకల జగదీశ్ చంద్ర అధ్యక్షత వహించి మాట్లాడుతూ పెన్షన్ పొందే హక్కు కోసం సుదీర్ఘ పోరాటం చేసిన అమరజీవి ధరం స్వరూప్ నకారా కృషి ఫలితమే ఈనాడు పొందుతున్న పెన్షన్ అని పెన్షనర్లు అందరూ ఐక్యంగా ఉండి తమ సమస్యల అన్నింటిని పరిష్కరించుకోవాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదీన పెన్షన్ పొందటానికి గత పది సంవత్సరాలుగా పోరాటం చేసి సాధించుకున్నామని, పెన్షనర్ల దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారం కోసం పోరాటం ఆగదన్నారు. తెలంగాణ బీఎస్ఎన్ఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ లిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాణాల పరిపూర్ణాచారి మాట్లాడుతూ బీఎస్ఎన్ఎల్ శాఖలో 20,000 మంది ఉన్నారని వారికి కనీస పెన్షన్ ను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టాప్రా రాష్ట్ర పూర్వ కార్యదర్శి కె.సత్తిరెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లకు హెల్త్ కార్డు పై కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, జిల్లా కోశాధికారి ఎండి.అబ్దుల్ ఖాదర్, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీమతి వనం వాణిశ్రీ, వాడపల్లి రమేష్ , జిల్లా ఉపాధ్యక్షులు యానాల కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శులు శ్రీమతి కౌసల్య సిహెచ్ బిక్షమయ్య ,పులి కృష్ణమూర్తి, గుండాల బిక్షమయ్య, టాప్రా సీనియర్ నాయకులు బంగారయ్య ,సత్యనారాయణ రావు, పి .రమణారెడ్డి, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, సావిత్రి, రబియా బేగం, సిహెచ్ .అంజిరెడ్డి, పి. వెంకట్ రెడ్డి బి. వెంకయ్య కట్ల జగన్నాథం రాధార బిక్షపతి, ఎస్ గోపాల్ రెడ్డి దాసరి సత్యనారాయణ , లక్ష్మీనారాయణ ,కృష్ణారావు ,ఆంజనేయులు ,ఏచూరి నరహరి ,యానాల పాపిరెడ్డి ,జిల్లా బృగు మహర్షి, అమీదుద్దీన్ ,జి .వీరయ్య ,ఎం. గిరి కుమార్ పాల్గొన్నారు.



అంబేద్కర్ అభయహస్తం వెంటనే అమలు చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున


నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో దళితులకు ఇచ్చిన దళిత బంధు అంబేద్కర్ అభయహస్తం వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం దళిత బంధు వాగ్దాన భంగానికి పాల్పడిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు పేరు మార్చి అంబేద్కర్ అభయస్తం పేరుతో రూ. 12 లక్షలు ఇస్తామనే వాగ్దానాన్ని నేటికి అమలు చేయలేదన్నారు. అంబేద్కర్ అభయ హస్తానికి నేటికీ ఎలాంటి విధివిధానాలు ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు చేసే పథకాలను పూర్తిగా రద్దు చేశారని విమర్శించారు. కులాంతర వివాహితులకు వెంటనే పారితో ఇవ్వాలని ఇండస్ట్రియల్ ద్వారా అమలయ్యే పథకాలకు సబ్సిడీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు వెంకన్న, నాయకులు జమదగ్ని, బొజ రాములు పాల్గొన్నారు.

19న జీఎంపీఎస్ ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

అధికారం చేపట్టిన వంద రోజుల్లో గొల్ల,కురుమలకు రెండు లక్షల రూపాయల చొప్పున నగదు జమ చేసి రెండో విడత గొర్ల పంపిణీ చేస్తామని గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ డిసెంబర్ 19న హైదరాబాదు ఇందిరాపార్క్ వద్ద జీఎంపీఎస్ ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో గొల్ల కురుమలు, గొర్రెల మేకల పెంపకందారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు కోరారు.మంగళవారం చౌటుప్పల్‌లో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం కొండె శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడారు.గత ప్రభుత్వం మొదటి విడత పంపిణీ చేసి రెండో విడత పంపిణీ చేయకుండా మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గొల్ల కురుమలు అధిక మెజారిటీతో గెలిపించుకోగా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని చెప్పి ఏడాది గడిచినా కూడా నేటికీ గొర్ల పంపిణీ చేయకుండా గొల్ల కురుమలను విస్మరించిందని విమర్శించారు.కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ అధికారం చేపట్టి యేడాదైనా వృత్తిదారులకు ఇచ్చిన హామీల అమలు చేయకుండానే ప్రజాపాలన విజయోత్సవ సభలు జరుపుకున్నారని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయకుండా వారి దృష్టిని పక్కదారి పట్టించి యాదవులకు సదర్ సమ్మేళనం పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేసిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో చర్చించి గొల్ల కురుమల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో రూ.2 లక్షలు జమచేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో ప్రజాభవన్ ముట్టడి చేయడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా డైరెక్టర్,జీఎంపీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ,జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ, ఉపాధ్యక్షులు కల్లూరి నగేష్,బద్దుల వెంకటేశం,సీనియర్ నాయకులు చేగూరి నర్సింహ్మ,బుగ్గ చంద్రమౌళి,గడగోటి జంగయ్య పాల్గొన్నారు.



సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు కోసం ఒత్తిడి తేవాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయ తలపెట్టిన ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేసేలా ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తేవాలని కోరుతూ సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు ఆ పార్టీ మండల నాయకులు మంగళవారం చౌటుప్పల్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడారు. ప్రజలకు హాని కలిగించే కాలుష్య పరిశ్రమను ఏర్పాటు చేయకుండా సీఎం దృష్టికి తీసుకెళ్లి ఈ అసెంబ్లీ సమావేశాలలోనే అం బుజా సిమెంట్ పరిశ్రమపై చర్చ జరిపి రామన్నపేటలో నిర్మించే సిమెంట్ పరిశ్రమను రద్దు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, లగచర్లలో ప్రజల నిరసనతో అక్కడ ఏర్పాటు చేయబోయే ఫ్యాక్టరీని రద్దు పరచిన విధంగానే రామన్నపేట మండల ప్రజల అభిప్రాయం మేరకు అంబుజా సిమెంట్ పరిశ్రమను రద్దు చేసే విధంగా చూడాలని ప్రభుత్వానికి విన్నవించాలని కోరారు.రామన్నపేట పట్టణానికి ఆనుకొని సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారని, దానిద్వారా పర్యావరణం పూర్తిగా దెబ్బతినడమే కాకుండా వ్యవసాయం, పాడి పరిశ్రమ, చేనేత పరిశ్రమ, గీత కార్మిక వృత్తి, గొర్రెల, మేకల పెంపకం ఇతర వృత్తులతోపాటు ప్రజలు అనారోగ్యం పాలవుతారని తెలిపారు. ఈ ఫ్యాక్టరీ రామన్నపేట, చిట్యాల మండలాలలోని 12 గ్రామాలకు నష్టం కలిగించే అవకాశం ఉందని వివరించామన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కూరెళ్ల నర్సింహాచారి, కల్లూరి నగేష్, మండల కమిటీ సభ్యులు నాగటి ఉపేందర్, భావండ్లపల్లి బాలరాజు, ఎండి రషీద్, గొరిగె సోములు, మేడి గణేష్, నాయకులు నీల ఐలయ్య , మూశం నరహరి, శానగొండ వెంకటేశ్వర్లు, గోగులింగస్వామి తదితరులు ఉన్నారు.

ఆలేరు రెవెన్యూ డివిజన్,రఘునాథపురం మండలం ఏర్పాటుపై అసెంబ్లీలో ప్రస్తావించా

- ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని, రాజపేట మండలం రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో సభ దృష్టికి తీసుకువెళ్లారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కొరకు , రెవెన్యూ మంత్రి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సానుకూలంగా స్పందించి కలెక్టర్‌తో సమాచారం సేకరించిన అనంతరం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు శాస్త్రీయంగా జరగలేదన్నారు.జనాభా, విస్తీర్ణం,పరిపాలన సౌలభ్యం ప్రాతిపదికన రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.ఎలక్షన్ల దృష్టిలో పెట్టుకొని కొత్త డివిజన్లు, కొత్త మండలాలు ఏర్పాటు చేసింది, కానీ రైతుల, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేయలేదన్నారు.రాష్ట్రంలో చాల చోట్ల రెవెన్యూ అనేక భూ సమస్యలు పెరిగాయని, అనేకం అపరిష్కృతంగా ఉండడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.అందుకే ప్రభుత్వం కొత్త రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు డిమాండ్ పరిశీలిస్తుందన్నారు.కొత్త డివిజన్లతో ప్రజలు ప్రయోజనం పొందుతారన్నారు. ప్రస్తుతం ఆర్డీవోలను కలిసేందుకు రైతులు, భూమి హక్కుదారులు 50-70 కిలోమీటర్ల కంటే ఎక్కువ ప్రయాణిస్తున్నారని చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలకు రెండే రెవిన్యూ డివిజన్లు ఉన్నాయని, భువనగిరి రెవెన్యూ డివిజన్ పైన అధిక పనిభారం పడుతుందన్నారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అనేది, ఆలేరు ప్రజల చిరకాల కోరిక, ఆలేరుని రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో దాదాపు 8 మండలాల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని సభాముఖంగా తెలిపారు.దానితో పాటు రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేసేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని, దయచేసి ఈప్రజాప్రభుత్వంలో మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు.మోటకొండూరు మండలంలో దగ్గర ఉన్న అన్ని గ్రామాలను పరిగణలోకి తీసుకోకుండా దూరంగా ఉన్న గ్రామాలను కలపడం వల్ల ఇబ్బందిగా ఉందన్నారు. ఇలాంటివి దగ్గర ఉన్న మండలంలో ఏర్పాటు చేయాలని కోరారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు గురించి అసెంబ్లీలో ప్రస్తావన జరపాలని, ఆలేర్ రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను పలు దఫాలుగా కలిశారు.పదేండ్ల కాలం నుండి అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నారు.

హాస్టల్ విద్యార్థులకు చలికి తట్టుకునే రగ్గులివ్వాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

హాస్టల్ విద్యార్థులకు చలికి తట్టుకునే రంగులు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ సైదా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలో వచ్చిన తర్వాత సంక్షేమ రంగాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో చలి విపరీతంగా పెరుగుతున్న కూడా చలికి తట్టుకునే రంగులను పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారని ఆరోపించారు. గత పది సంవత్సరాలు నుంచి హాస్టల్ విద్యార్థులకు పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు గత ప్రభుత్వం అందించకుండా విద్యార్థులను అన్యాయం చేసిందన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు ప్లేట్లు, పెట్టెలు, గ్లాసులు తక్షణమే అందించాలని కోరారు. అద్దె భవనాల్లో ఉంటున్న గురుకుల సంక్షేమ హాస్టల్లకు సొంత భవనాలను నిర్మించాలన్నారు. ప్రభుత్వం పెంచిన మెనూకు అందించాలని అంటున్న మెనూ పొంతన లేకుండా ఉందని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం నిర్దిష్ట మెనూ ను ప్రకటించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న వేములపల్లి మండల కార్యదర్శి సంపత్ ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్ సూర్య శీను రవి సమీర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | డిసెంబర్ 18, 2024 | www.navatelangana.com

నారుమళ్లు పరిశీలించిన ఏడీఏ

నవతెలంగాణ-మునగాల



మండలంలోని గణపరం గ్రామంలో మంగళవారం యాసంగిలో సాగుచేసే వరి నారుమడులను కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో తప్పనిసరిగా మంచి యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. నారుమడిలో ఎరువులను వేసుకోవాలని, నాటు వేయటాకి వారం రోజుల ముందు నారు మడిలో 4జి గుళికలు వేసుకో వాలన్నారు. చలితీవ్రత ఉన్నందువల్ల రాత్రి సమయంలో నారుమడిపైన పట్టాలు కట్టుకోవాలని చె ప్పారు. సాయంత్రం నీళ్ల బాగా పెట్టి, ఉదయాన్నే నీరు తీసేసి, కొత్త నీరు పెట్టాలన్నారు.అంతకు ముందు మండల కేంద్రంలోని పర్టిలైజర్ పె స్టి సైడ్స్ దుకాణాలను తనిఖీ చే శారు.షాపుల్లోని పురుగు మందు ల నాణ్యత,కంపెనీ వివరాలు, స్టా కు వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఓ రాజు, వ్యవ సాయ విస్తరణ అధికారి రేష్మ, రైతు మట్టయ్య పాల్గొన్నారు.

కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షునిగా షేక్ బాగ్దాద్

నవతెలంగాణ-కోదాడ టౌన్

కోదాడ మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా షేక్ బాగ్దాద్ నియామకమయ్యారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల ఆవరణలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన హడక్ కమిటీ అధ్యక్షులు భూలోకరావు, కర్తయ్య ఆధ్వర్యంలో బాగ్దాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సందర్భంగా బాగ్దాద్ కు నియామక పత్రం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో అల్లం ప్రభాకర్ రెడ్డి, పందిరి నాగిరెడ్డి, గంధం పాండు, ఎస్ఎస్ రావు,సైదిబాబు తదితరులు పాల్గొన్నారు. వీరితోపాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కత్తి సైదులు,వెంకటరత్నం, రఫీ, ప్రధాన కార్యదర్శిగా నామా నరసింహారావు,సంయుక్త కార్యదర్శి కాంపాటి శ్రీనివాసరావు,షేక్ బాజాన్, పంది తిరపయ్య,ట్రెజరర్ సోంపంగు శ్రీను,నాల్లయ్య ఈసీ మెంబర్లుగా షేక్ షఫీ, శ్రీను, జానీ మండల అసోసియేషన్ చైర్మన్ గా షేక్ ముస్తఫా,గౌరవ అధ్యక్షులుగా మహబూబ్ జానీ, ఈదుల కృష్ణయ్య, సీతయ్యలు ఎన్నికయ్యారు.

సెలవులు పెడితే.. పేషెంట్లు ఏం కావాలి ?

- వార్డులన్నీ ఖాళీగా ఉన్నాయి.. పేషెంట్స్ లేరు
- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-రామన్నపేట

హాస్పిటల్ అంటేనే అత్యవసర శాఖ డిసెంబర్ మాసమని, సరైన కారణాలు చూపకుండా సెలవులు పెడితే పేషెంట్లు ఏం కావాలి, ఎక్కడికి పోవాలి.. ఆలోచించాలి కదా అని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలకేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిని మంగళవారం ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. సుమారు రెండు గంటల పాటు ఆస్పత్రి మొత్తం కలియదిరిగారు. ప్రతి పేషెంట్‌ను కలుసుకొని ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓపీ దగ్గర ఉన్న పేషెంట్లను ఏమైందని తెలుసుకొని అక్కడికక్కడే ఆస్పత్రి వైద్యులతో వైద్యం చేయించారు. కొంతమంది పేషెంట్ల విషయం ఆరోగ్యశ్రీ విభాగం వారికి అప్పజెప్పి వారికి మెరుగైన వైద్యం అందేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.అటెండెంట్ రిజిస్టర్‌లను పరిశీలించి ఒక్కో ఉద్యోగి గురించి అడిగి తెలుసుకున్నారు. లీవ్ లెటర్లు ఉన్నాయని తెప్పించుకొని పరిశీలించారు.సుమారు 60శాతం ఉద్యోగులు సెలవులో ఉండడాన్ని చూసి అసహన వ్యక్తం చేశారు. డ్యూటీలో ఉండాల్సిన వారు సెలవులు పెట్టారని, అంతగా ప్రాముఖ్యత లేని వారు డ్యూటీలో ఉన్నారని తెలిపారు. మీరు చూపిన సెలవు చేతులలో సంతకాలు వారియేనా అని ప్రశ్నించారు. రిజిస్టర్‌లో సంతకాలు ఒక తీరుగా సెలవు చీటీలపైన మరోతీరుగా ఉండడంపై ఆరా తీశారు. ఒక ఉద్యోగి ఉన్నతాధికారుల సాంక్షన్ లేకుండానే 15



రోజులు దీర్ఘకాలిక సెలవు పెట్టడం సూపరింటెండెంట్ డా. ఈశ్వర్ అనుమతించడం భలే ఉందని, ఉన్నతాధికారుల అనుమతి అక్కర్లేదని ప్రశ్నించారు. ఉద్యోగులకు అడిగిన వెంటనే సెలవులు ఇస్తూ ధర్మాత్మునిగా ఉన్నావుగా ఉన్నావ్ అని సూపరింటెండెంట్‌ను ఉద్దేశించి అన్నారు.ఇంతమంది ఉద్యోగులు సెలవు పెడితే పేషెంట్లకు ఎవరు సేవ చేస్తారని ప్రశ్నించారు.గైనకాలజిస్ట్ పోస్ట్ ఖాళీగా ఉండడానికి చూసి ఫోన్‌లో డీసీహెచ్ఎస్‌తో మాట్లాడారు. వెంటనే ఇక్కడ ఒక గైనకాలజిస్టును నియమించాలని ఆదేశించారు. ప్రతి రూమును, ప్రతి వార్డును నిశ్చితంగా పరిశీలించారు. మూడు వార్డుల్లో కలిపి ఏడుగురు ఇన్ పేషెంట్లు మాత్రమే ఉండడాన్ని చూసి రామన్నపేటలో పేషెంట్లే లేరా లేక మనం వారిని పట్టించుకోకపోవడంతో దూరంగా వెళ్ళిపోతున్నారా అని వైద్యులను ప్రశ్నించారు. పేషెంట్లకు బెడ్ షీట్లు ఎందుకు ఇవ్వడంలేదని, వెంటనే ఒక్కొక్కరికి రెండు బెడ్ షీట్లు ఇవ్వాలని ఆదేశించారు. అందుబాటులో లేవని సూపరింటెండెంట్ తెలపడంతో వెంటనే 150 బెడ్‌షీట్లను పంపించాలని జిల్లా ఉన్నతాధికాలకు ఆదేశించారు. ఆస్పత్రిలో పెట్టే భోజనాన్ని పరిశీలించారు. పేషెంట్లకు వంకాయ కూర పెడతారా అని సూపరింటెండెంట్‌ను ప్రశ్నించారు.పప్పుచారులో పప్పు లేదని, సొరకాయ ముదిరిపోయిందని, గుడ్డు నాణ్యతగా లేదని ఫుడ్ కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో తెలుపుతూ నాణ్యమైన పౌష్టికాహార భోజనాన్ని ఇంట్లో నీవు తింటున్నట్లుగా పేషెంట్లకు పెట్టాలని ఆదేశించారు. మంచినీటి సౌకర్యం లేకపోవడంతో మిషన్ భగీరథ ఉద్యోగులను పిలిపించి వెంటనే మిషన్ భగీరథ నీటిని అందించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హెచ్పీసీఎల్ అధికారులతో మాట్లాడి రెండు వాటర్ ఫిల్టర్ లను అందించాలని కోరారు.బోగారం గ్రామానికి చెందిన ఒక పేషెంటు నాకు ఒక కాలు పూర్తిగా లేదని బ్యాటరీతో నడిచే త్రివీల్ బండి ఇప్పించాలని కోరారు. అక్కడికక్కడే అనేక సమస్యలు పరిష్కరించడానికి తక్షణ చర్యలు చేపట్టారు.ఆస్పత్రి ఆవరణ చూస్తున్న కాంప్లెక్స్ మడుగులకు కిరాయి వసూలు కోసం నోటీసులు ఇవ్వాలని, అద్దెలు చెల్లించని వారిపై తక్షణం చర్యలు చేపట్టాలని, కొత్తగా మడిగె వేసుకున్న వారి దగ్గర నుండి కూడా అద్దె వసూలు చేయాలని ఆదేశించారు. సూపరింటెండెంట్ కార్యాలయంలో రిజిస్టర్లను పరిశీలిస్తున్న సమయంలోనే ప్రతి వార్డుల్లో బెడ్లపై బెడ్ షీట్లను సర్దిపెట్టారు.యుద్ధ ప్రాతిపదికన వార్డులను క్లీన్‌గా ఉంచే ప్రయత్నం చేశారు. పేషెంట్లను కలెక్టర్ ఏమైనా అడిగితే అన్ని మంచిగా చెప్పాలని ముందుగానే సూచించడం కోసమెరుపు.

జాతీయ స్థాయి ఇంపాక్ట్ క్విజ్‌లో కోదాడ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కోదాడరూరల్



జాతీయస్థాయి ఇంపాక్ట్ క్విజ్‌లో కోదాడ తేజ విద్యాలయ విద్యార్థుల మంచి ప్రతిభ చూపి బంగారు పతాకాలు ప్రశంసా పత్రాలు అందుకున్నారని ప్రిన్సిపాల్ రమాదేవి సోమిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. న్యూఢిల్లీలో ఇంటాక్ క్విజ్ జాతీయ స్థాయి తుది పోటీలు జరిగాయి. దేశవ్యాప్తంగా (25) జట్లు వివిధ రాష్ట్రాల నుంచి ఫైనల్ పోటీల్లో పాల్గొన్నాయి. భారత దేశ సంస్కృతి, కళలు, వారసత్వం అంశాల మీద అవగాహన కోసం పాఠశాల స్థాయి విద్యార్థులకు ఈ పోటీలను నవంబర్, డిసెంబర్ నెలల్లో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతలను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. కొమరబండకు చెందిన తేజ విద్యాలయ విద్యార్థులు నోముల సృజన్ గుప్త (9వ తరగతి) , ధరావత్ నితీష్ రాజ్ (8వ తరగతి) జట్టు నవంబర్ లో హైదరాబాద్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. జాతీయ స్థాయికి ఎంపికైనారు.తెలంగాణ రాష్ట్రం నుంచి అర్హత సాధించి ఫైనల్ పోటీలో కోదాడ మండలం కొమరబండ లోని తేజ విద్యాలయ చెందిన నొముల సృజన్ గుప్త (9వ తరగ) , ధరావత్ నితీష్ రాజ్ (8వ తరగతి) విద్యార్థులు అత్యున్నత ప్రతిభ చూపి తృతీయ స్థానంలో నిలిచారు. జాతీయ స్థాయి ఫైనల్స్ పోటీలు ఇంటాక్ కేంద్ర కార్యాలయంలో జరిగాయి. ప్రసిద్ధ క్విజ్ మాస్టర్ కునాల్ సావర్కర్,దృశ్య , శ్రవణ మాధ్యమంలో తెర మీద భారతీయ సంస్కృతి, వారసత్వ, ఆచార సంప్రదాయాలు మీద ప్రశ్నలతో క్విజ్ ను ఆసక్తికరంగా నిర్వహించారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన తేజ విద్యాలయ విద్యార్థులు నోముల సృజన్ గుప్త , ధరావత్ నితీష్ రాజ్ లకు మెంబర్ సెక్రటరీ ఆఫ్ ఇంటెక్ రిటైర్డ్ ఐఏఎస్ రవీందర్ సింగ్, ఇంటెక్ సెక్రెటరీ పూర్ణిమ దత్తు లు బంగార పతకం, సర్టిఫికేట్, పుస్తకాలను బహుమతిగా అందజేశారు.విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి , డైరెక్టర్ సోమిరెడ్డి అభినందించారు.

'పేదలకు సీఎం సహాయ నిధి ఒక వరం'

నవతెలంగాణ-మద్దిరాల

నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఒక వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కాల అవిల మల్లు యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో లబ్ధిదారులైన దగ్గుల చిన్న సోములుకు 12 వేల రూపాయల చెక్కును రామ్ చరణ్ కు 60 వేల రూపాయల చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బరపటి ఉపేందర్ గ్రామ శాఖ అధ్యక్షుడు దగ్గుల మల్లయ్య దగ్గుల లింగయ్య వెంకన్న కొమ్ము అంజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పట్ల ప్రభుత్వం స్పందించడం హర్షణీయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేర్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం హర్షణీయమని రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆర్యవైశ్య భవనంలో రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. కో కన్వీనర్ ఆర్ జనార్దన్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న క్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను అభినందిస్తూ సమావేశం ఏర్పాటు చేశారు. చెక్క వెంకటేష్, సముద్రాల సత్యం మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో వ్యాపార అభివృద్ధి చెందుతుందన్నారు. కళ్ళేపు ఆడవయ్య, ఎండి సలీం మాట్లాడుతూ గత పాలకుల ఆలేరు అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. భేతి కృష్ణాహరి , వంగ రవి మాట్లాడుతూ ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అమల్లో చూపించాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ సమావేశంలో మంచన మల్లేశం, యేలుగల కుమారస్వామి, కామిటికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీవీబీ పేరు తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు

- బ్యాంకు మేనేజర్ హర్షవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

కేంద్ర ఆర్థిక సేవల విభాగం ఆదేశానుసారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఎన్నో బ్యాంకింగ్ సేవలు అందించిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఇక నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారి రాష్ట్ర వ్యాప్తంగా ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు అందిస్తుందని చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం ఏపీజీవీబీ బాంచి మేనేజర్ కె.హర్షవర్ధనరెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇప్పుడు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక బ్రాంచీలు ఉన్న బ్యాంక్‌గా మారనుందని, కేంద్ర ప్రభుత్వం గ్రామీణ బ్యాంక్ లను అనుసంధానం చేసి ప్రతి రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ ఉండేలా చర్యలు తీసుకుందని తెలిపారు.ఇందులో బాగంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు శాఖలు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖలు కలిపి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు చేసే సమయంలో మన బ్యాంక్ సేవలు ఈ నెల 28 నుంచి 31 వరకు పూర్తిగా ఆగిపోనున్నాయని, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపిఐ అనగా ఫోన్ పే, గూగుల్ పే ఇంకా కొన్ని సేవలు పూర్తిగా పనిచేయవని మేనేజర్ తెలిపారు. కావున మన బ్యాంక్ ఖాతాదారులు ముందుగా గమనించి ఈనెల 27 లోపు అత్యవసరమైన బ్యాంకింగ్ కార్యకలాపాలను నిర్వహించుకోవాలని తెలిపారు. బ్యాంకు సేవలు తిరిగి 1వ తేదీ జనవరి 2025 నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా అన్ని రకాల సేవలు యధావిధిగా ఖాతాదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ మార్పుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అందుబాటులోకి 108 సర్వీసు

నవతెలంగాణ-గరిడేపల్లి



గరిడేపల్లి మండలానికి రాష్ట్ర ప్రభుత్వం 108 వాహనాన్ని కేటాయించింది. రాష్ట్రంలో అన్ని జిల్లాలలోని మండల కేంద్రాలకు అవసరమైన చోట 108 కొత్త వాహనాలను కేటాయించింది. దీనిలో భాగంగా మండల కేంద్రమైన గరిడేపల్లికి 108 నూతన వాహనం అందుబాటులోకి వచ్చింది. దీంతో మండలంలోని ప్రజలకు ఈ వాహనంతో ఎంతో ప్రయోజనం చేకూరనున్నది. ఈ 108 వాహనంలో పైలెట్ తో పాటు హెల్త్ టెక్నీషియన్ ఉంటారు. హెల్త్ టెక్నీషియన్ ద్వారా ప్రమాద బారిన బడిన వ్యక్తికి ప్రాథమిక చికిత్స అందించే అవకాశం ఉంటుంది. 108 వాహనంలో పైలట్ గా నేలపట్ల రవి హెల్త్ టెక్నీషియన్ గా ఎం సరిత పనిచేస్తున్నారు. గతంలో మండలంలో ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో నేరేడుచర్ల లేదా హుజూర్నగర్ నుంచి 108 వాహనం వచ్చేది. ఇప్పుడు గరిడేపల్లి మండలానికి ప్రత్యేకంగా 108 నూతన వాహనాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తేవడంతో ప్రమాదం బారిన పడిన వ్యక్తులకు మరింత సేవలు అందించే అవకాశం కలిగింది. మండలానికి ప్రత్యేకంగా 108 వాహనాన్ని కేటాయించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పేదలకు రూ.12 వేలు ప్రకటించడం పట్ల హర్షం

నవతెలంగాణ-నూతనకల్

ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలలో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే భూమిలేని నిరుపేదలకు ఏటా రూ.12 వేలు సహాయాన్ని అందజేస్తామని ప్రకటించి ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేస్తుండడం పట్ల కాంగ్రెస్ పార్టీ సేవాతల్ నియోజకవర్గ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 28న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంవత్సర పాలనలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం పట్ల ప్రజలు అభినందిస్తున్నారని అన్నారు.

నిరుద్యోగ భృతి అమలు చేయాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్

నవతెలంగాణ-గరిడేపల్లి

అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనీ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ళ నవీన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన ఎమ్మెస్ భవనంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందునిరుద్యోగ భృతి పై హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన అమలుపై ఇంతవరకు నోరు ఇప్పడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే అమలుకు సిద్ధం కావాలనీ ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతున్నప్పటికీ యువతకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అరకొరగానే ఉద్యోగాలను భర్తీ చేశారని తెలిపారు. నిరుద్యోగ భృతి అమలుకు గత కేసీఆర్ ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం హామీపై నోరువిప్పడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, మోడీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగ యువతను నిలువునా మోసం చేశారని ఆరోపించారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో ఐక్య పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.

రైతులు ఫోన్ పే సేవలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ- చిట్యాల

రైతుల సౌకర్యం కోసం మంగళవారం నుంచి ఫోన్ పే సేవలను అందుబాటులోకి తీసుకువస్తునట్లుగా పీఏసీఎస్ చైర్మెన్ ఏనుగు రఘుమారెడ్డి తెలిపారు .మంగళవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక లావాదేవీల నిమిత్తము గత కొన్ని సంవత్సరాలుగా కేవలం నగదు చెల్లింపుల ప్రక్రియ మాత్రమే కొనసాగడం వలన సొసైటీ రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని నేటి నుంచి ఫోన్ పే సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని ,రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, డైరెక్టర్ లు పిశాటి భీష్మారెడ్డి,గడ్డం సత్తిరెడ్డి, టేకుల కవితా అంజిరెడ్డి, ఏదుళ్ల అజిత్ రెడ్డి, మామిడి శ్రీరాములు, బోయపల్లి స్వామి,మేడి అచ్చమ్మ, మురాల గోపయ్య,గంగాపురం భాస్కర్‌లి , సీఈఓ బొంతల రాజి రెడ్డి, సిబ్బంది, రైతులు అరూరి జ్యోతి, మేడబోయిన దుర్గయ్య,వీరేష్,శ్రీను, సురుగూరు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-క్లాక్‌టవర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చిన మెరకు సమగ్ర సర్వ శిక్ష ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని లికులావివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జునలి డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ముందు లితెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె శిబిరానికి హాజరై మద్దతు ప్రకటించి మాట్లాడారు. విద్యాశాఖలోని సమగ్ర శిక్ష మన రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నదన్నారు.18 ఏండ్ల నుండి సర్వ శిక్ష ఉద్యోగులు 19600 మంది పాఠశాల విద్య అభివృద్ధి కోసం వారి నైపుణ్యాన్ని కృషిని అందిస్తున్నారన్నారు. ఈ రంగంలో వివక్ష, ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబాలా వరనని. వీరి స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.



వెంటనే పే స్కేల్ వర్తింపచేయాలని, ప్రతి ఉద్యోగి కి జీవిత బీమా 10 లక్షలు ,ఆరోగ్య బీమా 10 లక్షలు సౌకర్యం కల్పించాలని, పదవి విరమణ చేస్తున్న వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మెలుగురి కృష్ణ, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాజు, వివిధ కేటగిరి ల ఉద్యోగులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు



- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

పత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం మండలంలోని నెమలికాల్వలో గల వెంకటేశ్వర శ్రీసాయి జిన్నింగ్ మిల్లును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని సిసిఐ కొనుగోలుకేంద్రంలోనే అమ్ముకోవాలని,దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిన్నింగ్ మిల్ ద్వార ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేయాలని తెలిపారు. తేమ శాతం మిషన్ ద్వారా తేమ శాతాన్ని స్వయంగా కలెక్టర్ పరిశీలించారు. పత్తి కొనుగోళ్లు అయిన రైతులకు 48 గంటల్లోపు వారికి డబ్బులు చెల్లించాలన్నారు.రైతులు విత్తనాల ఎంపికలో సర్టిఫైడ్ విత్తనాలను మాత్రమే వ్యవసాయ అధికారుల సూచనల మేరకు కొనుగోలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి,సీసీఐ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థను పటిష్ట పరచాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వ పాఠశాలలో విద్యావ్యవస్థను పటిష్టపరచాలని, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశాలను జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ ఆకస్మికంగా తనకి చేశారు. కాంప్లెక్స్ సమావేశం జరుగుచున్న తీరుతెన్నులను పరిశీలించారు. వృత్తిపర నైపుణ్యాలను పెంపొందించుటలో కాంప్లెక్స్ సమావేశాల ప్రయోజనాల గురించి చర్చించారు. విద్యార్థులలో ప్రతిభా పాటవాలను వెలికి తీసి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ చదవడం, రాయడం, గణిత సామర్థ్యాలు వచ్చేటట్లు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్, మండల విద్యాధికారి ఎ లక్ష్మీ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు మంజుల, వెంకటయ్య ఉపాధ్యాయులు కోట శ్రీనివాసరావు, శోభ, రవికిరణ్, దశమంతరెడ్డి, సయ్యద్, సుచరిత, శ్రీదేవి, సరిత తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో కార్మిక ఉద్యమాలను ఆపలేరు



నకిరేకల్

నవ తెలంగాణ -నకిరేకల్

అక్రమ అరెస్టులతో కార్మిక ఉద్యమాలను ఆపలేరని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వంటిపాక వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేసి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ లో జరిగే ధర్నాకు వెళ్తున్న కార్మికులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో కార్మికులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఏపూరి యశోద, పి సైదులు, యుగేందర్, రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

చిట్యాల : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లే కార్మిక సంఘం నాయకులను అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడాన్ని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలో మంగళవారం తెల్లవారు జామున నగేష్ తో పాటు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ (నాయకులను అక్రమంగా పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు.గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మునుగోడు : చాలీచాలని వేతనాలతో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టే ఉద్యమాన్ని అక్రమ అరెస్టులతో ఆపలేరని సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి ఎర్రగోని లింగయ్య అన్నారు . మంగళవారం హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద సిఐటియు రాష్ట్ర కమిటీ మహాధర్నకు పిలుపు ఇవ్వడంతో మునుగోడు మండలంలోని గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులు మహాధర్నకు బయలుదేరగా వాహనాలల్లో వెళ్తున్న గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు అరెస్టు చేయడం దారుణమని మండిపడ్డారు . గ్రామపంచాయతీ కార్మికులకు గత ఆరు మాసాలుగా పెండింగ్లో ఉన్న బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి



చిట్యాల

గ్రామపంచాయతీ కార్మికులను పర్మిట్ చేయాలని కోరారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి మల్ల యాదగిరి, ఎర్రగోని లింగయ్య, అరుణ ,పెద్దమ్మ , వంపు యాదయ్య, ఏర్పుల మోహన్, సైదులు, నరసింహ, లలిత, పావని, సంపూర్ణ, అండాలు, లక్ష్మయ్య, శివశంకర్, కొప్పోలు లింగయ్య, దశరథ, సైదులు,కిరణ్, రామచంద్రం, గోవర్ధన్ తదితరులున్నారు.

కామినేని విద్యార్థులకు ఐసీఎంఆర్ అవార్డులు

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

024 ఐసీఎంఆర్ రీసెర్చ్ అవార్డ్స్ లో నార్కట్‌పల్లిలోని కామినేని డెంటల్ కాలేజీకి చెందిన విద్యార్థులకు అవార్డులు వచ్చాయి. ఫస్టియర్ విద్యార్థులు మిస్ వామిక, మిస్ విష్ణు ప్రియ ,మిస్ హసిత ,మిస్ షైనీ ,మిస్ రమ్య ,సెకండ్ ఇయర్ విద్యార్థి మిస్ రోహిణిలు ప్రొపోజ్ చేసిన రీసెర్చ్ టాపిక్‌ను ఐసీఎంఆర్ వారు గుర్తించి రీసెర్చ్ గ్రాంట్ ను ఇవ్వటానికి తుది నిర్ణయంను వారి ఆఫీషియల్ వెబ్సైటు లో ప్రచురించారని ప్రిన్సిపల్ డాక్టర్ మహేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విధమైన అవార్డు చాలా అరుదైనది గా పేర్కొని ఇందుకు అన్ని విధాలా కృషి చేసిన విధార్థులకు వారి రీసెర్చ్ గైడ్స్ కు ప్రతేక అభినందనలు తెలిపారు.



69 క్వింటాళ్ల రేషన్ బియ్యం మాయం

- రేషన్ డీలర్ పై కేసు నమోదు

నవతెలంగాణ- కట్టంగూర్

ప్రజలకు అందించాల్సిన రేషన్ బియ్యం దుర్వినియోగం చేసినందుకు గాను రేషన్ డీలర్ పై కేసు నమోదు చేసినట్లు పౌరసరఫరాల శాఖ నాయబ్ తహసిల్దార్ రాచకొండ జ్యోతి తెలిపారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన రేషన్ డీలర్ మాతంగి శివకుమార్ ప్రజలకు అందించాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టించాడని అతనిపై 6(ఏ) తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. మంగళవారం సాధారణ తనిఖీలో భాగంగా శివ కుమార్ రేషన్ షాప్ కు వెళ్లి నిల్వ స్టాకు పరిశీలించగా తేడా ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. రికార్డులో మొత్తం 69.62 క్వింటాల బియ్యం నిల్వ ఉన్నట్లు ఉండగా షాప్ లో ఎలాంటి బియ్యం నిల్వలు లేకపోవడంతో అతని పై 6(ఏ) తో పాటు స్థానిక పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆమె వెంట ఆర్ఐ కుమార్ రెడ్డి ఉన్నారు.

పదవ తరగతి మెమో పోయినది

నేను అనగా భాషబోయిన మహేష్ తండ్రి: శేఖర్, గ్రామం: కంచనపల్లి, మండలం: అడ్డగూడూరు, జిల్లా: యాదాద్రి. తేది: 07-12-2024 శనివారం రోజున కంచనపల్లి నుండి అడ్డగూడూరు కి బైక్ పై ప్రయాణిస్తుండగా పదవ తరగతి మెమో పోయినది. ఎవరికైనా కనపడిన లేదా దొరికిన దయచేసి 9391433613, 7981364270 గల నెంబర్ లకు దయచేసి సమాచారం తెలపగలరు.

మహారాజ శ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు:
మిర్యాలగూడ గారి సమక్షంలో నల్లగొండ జిల్లా
I.A. No. 318 ఆఫ్ 2024
ఇన్
O.S. No. 176 ఆఫ్ 2018

మధ్య:
కట్ట విమలమ్మ అండ్ అదర్స్ .....వాదులు
మరియు
వడ్లపల్లి లక్ష్మమ్మ అండ్ అదర్స్ .....ప్రతివాదులు
టూ

2. వడ్లపల్లి లక్ష్మమ్మ, భర్త: సత్యనారాయణ, వయస్సు: 66 సం॥లు, వృత్తి: వ్యవసాయం, నివాసం: ఆంజనేయ స్వామి గుడి దగ్గర, యెనేమిదిగులు గ్రామం, పెద్దవూర మండలం, నల్గొండ జిల్లా.
3. కల్లూరు అలియమ్మ, భర్త: బిక్షమయ్య, వయస్సు: 61 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: బోను తండా గ్రామం, పెద్దవూర మండలం, నల్గొండ జిల్లా.

మీపై సదరు కట్ట విమలమ్మ అండ్ అదర్స్ గారు సదరు దావా ఆస్తుల విభాగానికి సదరు కోర్టు లో ధాఖలు చేసినారు. సదరు దావాలో మీకు నోటీసులు కోర్టు ద్వారా, రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా పంపినను, అవి తామీలు కాక వాపసు వచ్చు చున్నవి. సదరు దావా వాయిదా తేది: 18-12-2024 న కలదు. సదరు వాయిదా నాడు ఉదయము గం॥ 10:30 ని॥లకు లగాయతు సదరు కోర్టులో మీరు స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై మీ జవాబు ధాఖలు చేసుకోవచ్చును లేనిచో మీ పరోక్షములో కోర్టు వారు మీ కేసును విచారించెదరు

//కోర్టు వారి అనుమతి తో//

ఇట్లు
1. గౌరు వెంకటేశ్వర్లు,
2. I. మంజునాథ్,
3. వీర్ల వినోద్,
4. గౌరు భాను తేజ,
అడ్వకేట్స్,
ఇంటి నెం: 26-85,
మెయిన్ బాజారు, మిర్యాలగూడ.
సెల్: 9440421303, 8008688118, 8688728668, 9441321365

తేది: 17-12-2024

నవతెలంగాణ

చందేపల్లి ప్రాథమిక పాఠశాలకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని చందేపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు విద్యావాలంటరీ నియామకం కోసం రాగిరి రితీష్ తన తండ్రి రాగిరి సంజీవ స్మారకార్థం (ప్రైవేట్ ఉపాధ్యాయురాలి)కోసం రాగీరు రితీష్ రూ.25 వేలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు ఉన్నత స్థాయితో పాటు జ్ఞానాన్ని పెంపొందిస్తుందని, భవిష్యత్‌లో పాఠశాలకు ఎలాంటి సహాయ సహకారాలనైనా అందిస్తాననన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీపతి నరేందర్,ఉపాధ్యాయురాలు మదూరి విజయ, మను శ్రీ యాజమాన్య మాజీ కమిటీచైర్మెన్ బొట్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలను చెల్లించాలి

నవతెలంగాణ-మోటకొండూరు

గ్రామ పంచాయతీ కార్మికులను 2వ పీఆర్సీలోకి తీసుకువచ్చి జీవో 60 ప్రకారం వేతనాలను చెల్లించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు డిమాండ్ చేశారు.మంగళవారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చలో ఇందిరాపార్క్ వద్ద మహాదర్నా కార్యక్రమం చేపట్టగా మండలకేంద్రం నుండి తరలివెళ్లిన సందర్భంగా కొల్లూరి ఆంజనేయులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గోసంగి పరమేష్ బొట్ల గణేష్,ఆడెపు ఇస్తారి, రాములు, నర్సింహా, యాదగిరి, మైసయ్య,భాగ్య,మణెమ్మ, బాలయ్య, కవిత, సుదర్శన్,చంద్రమ్మ,లావణ్య,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పెన్షనర్ల సమస్యల పరిష్కారం కొరకు టిపిపిఆర్‌పిఎ , ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం జాతీయ పెన్షనర్స్ దినోత్సవం టీఎన్జీవో భవనంలో జిల్లా అధ్యక్షుడు కడారు రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆలేరు ఉపశాధికారి కట్టా శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ పెన్షన్ల సమస్యలను త్వర త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు .దినోత్సవ ప్రాముఖ్యతను వివారించారు. అధ్యక్ష కార్యదర్శులు రమేష్,బొమ్మకంటి బాలరాజు ఆధ్వర్యంలో పెన్షనర్ల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింపజేస్తూ ,త్వరితగతిన పరిష్కరించేటట్లు కృషి జరుగుతుందన్నారు.పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా ప్రముఖ కవి డాక్టర్ లింగంపల్లి రామచంద్ర, గంధమల్ల సరోజన లని మెమొంటో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో బాలేశ్వర్, జ్ఞానేశ్వర్,ఎండి జానీ మయినుద్దీన్,రామనరసయ్య,జిట్ట భాస్కర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, సిహెచ్ విజయలక్ష్మీ, ఎండి.యాకుబ్, ఎండి.అలీమోద్దీన్, సభ్యులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్ సమావేశం సందర్శన

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాథపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరుగుతున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి కందుల సత్యనారాయణ అకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, వారిని మన పిల్లలుగా భావించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు. పదవ తరగతి విద్యార్థుల విద్యాభ్యాసాన్ని పరిశీలించి వారికి తగిన సూచనలు ఇచ్చారు.అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలల నిర్వహణ, పర్యవేక్షణ పట్ల ఎంఈఓ చందా రమేష్‌ను డీఈఓ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్, మండల విద్యాధికారి చందా రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

తాజ్‌పూర్ మాజీ సర్పంచ్‌కు పితృవియోగం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ నాయకులు బొమ్మారపు సురేష్ తండ్రి పరమపదయించగా, మంగళవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి తండ్రి పార్థివదేహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు, అబ్బగాని వెంకట్, నీల ఓంప్రకాష్, జక్క రఘువేందర్‌రెడ్డి, సందెల సుధాకర్,జడల యశీల్, ఎనబోయిన ఆంజనేయులు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, కొండల్, అశోక్ పాల్గొన్నారు.

నెల్లిబండలో ఉచిత పశువైద్య శిబిరం



నవతెలంగాణ -నకిరేకల్

మండలంలోని నెల్లిబండ గ్రామంలో కడపర్తి గోపాలమిత్ర కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గర్భకోశ పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 55 పశువులకు గర్భకోశ చికిత్స చేసి అందులో పంపిణీ చేశారు. దూడలకు నటల మందు తాగించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి జె. రాంరెడ్డి , గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్, గోపాలమిత్రలు వై. శంభు లింగం, ఎన్. బిక్షం, ఓ ఎస్ అబ్దుల్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పట్ల అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామంలో వైఆర్జి కేర్ ఎల్‌డబ్ల్యూఎస్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశాల శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహనా కార్యక్రమం నిర్వహించి అనంతరం టెస్టింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు రామారావు, ఐసీటీసీ లక్ష్మణ్, సూపర్వైజర్ సుజాత, జైపాల్, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

8వ రోజుకు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

సంఘీభావం తెలిపిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే సునీత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరుకుంది. సమ్మెకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత సమ్మెకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక శాఖ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేశారు .ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లకు వేతనాలు పెంచారు.కేజీబీవీ లలో పని చేసే ఉద్యోగులకు కూడా న్యాయం చేశామన్నారు.విద్యుత్ శాఖలో పని చేసి కాంట్రాక్ట్ ఉద్యోగులను సైతం రెగ్యులర్ చేశాం ల్చర్లను సైతం రెగ్యులర్ చేశామన్నారు.మీ ఉద్యోగ విషయంలో మాత్రం కొంత న్యాయం జరగలేదన్నది వాస్తవం. .ఈ ప్రభుత్వంలో మేము మీ వెంట ఉండి పోరాడి మీకు న్యాయం జరిగే విధంగా కృషి చేశామన్నారు.ఈ సమ్మెకు జిల్లా ఎంఈఓల సంఘం ఆధ్వర్యంలో నాగవర్ధన్‌రెడ్డి, సురేష్‌రెడ్డి ,లక్ష్మి ,యామిని, రఘురామిరెడ్డి, రమేష్,సెక్టోరియల్ అధికారి లింగారెడ్డి, ప్రభుత్వ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి తదితరులు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సమగ్ర ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మంగ పాండరి ,కార్యదర్శి తిరుపతి, నాగార్జున కవిత ,అరుణ, భవాని సంధ్య, కృష్ణ లు పాల్గొన్నారు.

నేడు డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-పాలకీడు

మండలంలోని భవానిపురం డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో నేడు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది. బాలాజీ మల్టి స్పెషాలిటీ హాస్పిటల్స్, మిర్యాలగూడ వారి పిల్లల డాక్టర్, కంటి డాక్టర్, పంటి డాక్టర్, స్త్రీల డాక్టర్, జనరల్ ఫీజేషియన్ డాక్టర్లచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతున్నది. ఇట్టి ఉచిత వైద్య శిబిరం లో వైద్య పరీక్షలు చేసి ఉచితముగా మందులు ఇవ్వబడును, అవసరాన్ని బట్టి రక్త పరీక్షలు, బీపీ పరీక్షలు కూడా చేయబడును. కావున సమీప గ్రామాల ప్రజలందరూ ఇట్టి సదవకాహమును వినియోగించు కోగలరని డెక్కన్ సిమెంట్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస రాజు, సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ నాగ మల్లేశ్వరరావ్‌లు తెలిపారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ దిర్శించర్ల పాఠశాల విద్యార్థులకు సుమారు 18 వేల రూపాయల క్రీడా సామాగ్రిని క్లబ్ అధ్యక్షులు రామస్వామి జిలకర అధ్యక్షతన పిఎంజెఎఫ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్, మోటివేషనల్ స్పీకర్ మదన్మోహన్ రేపాల ఉన్నత పాఠశాలకు, ప్రాథమిక పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక అభివృద్ధికి తోడ్పడతాయని విద్యార్థులు మంచి లక్ష్యాలను సాధించి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు, మండల విద్యాధికారి పుట్లూరీ సత్యనారాయణ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, సభ్యులు కొణతం ఆదిరెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీను పాల్గొన్నారు.



ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

నవతెలంగాణ-చిలుకూరు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని మండల ఎంపీడీవో గిరిబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జె జె నగర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం కల్పిస్తున్నామన్నారు ఇల్లు లేని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షరీఫుద్దీన్ సిద్దెల రాజేష్ పాల్గొన్నారు

విద్యార్థులకు కొనసాగుతున్న ఓజేటి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం (ఓజేటి) ఆఫీస్ అసిస్టెంట్ షిప్ కోర్సు విద్యార్థులు డిసిసిబి బ్యాంకు నేరేడుచర్ల ను సందర్శించడం జరిగింది. బ్యాంకు మేనేజర్ సతీష్ సిబ్బంది అశోక్ బ్యాంకులోని విధి నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బ్యాంకింగ్ కార్యకలాపాల పైన, మరియు ఈటి విద్యార్థులు కూడా ఆయా ఎలక్ట్రికల్ షాప్ ను సందర్శించి రివైండింగ్ పనులను తెలుసుకున్నారు. ఏసీ పి అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ కోర్సు విద్యార్థులు గరిడేపల్లి మండలంలోని కేవీకే గడ్డిపల్లి ని సందర్శించారు. వ్యవసాయ అనుబంధ సంబంధించిన కార్యకలాపాల గురించి అవగాహనను, శిక్షణ పొందారు.ఈ కార్యక్రమాలలో లెక్చరర్లు కే శ్రీనివాసు,వెంకన్న,ప్రసాదు, వీరు నాయక్, అపర్ణ మరియు వీరేశులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా పౌరసరఫరాల అధికారి

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో వరి కొనుగోలు ఏ విధంగా జరుగుతుంది, రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, రైతులకు సకాలంలో డబ్బులు వస్తున్నాయా వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని ప్రకాలంలో డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రం నిర్వహణ పని తీరుపట్ల అన్ని తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా వరి కొనుగోలు కేంద్రం మును ముందు జరిపియాలని ప్రభుత్వం ఇచ్చే బోనస్ కూడా తొందరగా అదే విధంగా చూడాలని సూచన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సీఈఓ నితీష్ కుమార్, శేఖర్ రెడ్డి, వెంకటయ్య, హరి, యాదమ్మ, చంద్రకళ, నరసింహ, రాములు, రైతులు పాల్గొన్నారు.

పట్టుదల, క్రమశిక్షణతో మంచి ఫలితాలు

నవతెలంగాణ-శాలిగౌరారం

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల ఆత్మ సైర్థ్యంతో విద్యానభ్యసించి మంచి ఫలితాలు సాధించాలని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ చైర్ పర్సన్,యూత్ ఎంపవర్మెంట్ ట్రైనర్ లయన్ రేపాల మదన్ మోహన్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 10 వేల విలువ గల స్పోర్ట్స్ మెటీరియల్‌ను మదన్ మోహన్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రతి విద్యార్థి కి విద్య తో పాటు క్రీడలు కూడా అవసరమన్నారు. ఈ కార్యక్రమంో లయన్స్ క్లబ్ రీజన్ చైర్మన్ వెంకటేశ్వరరావు,లయన్స్ క్లబ్ డిసి మెంబర్, హంగర్ రిలీఫ్, గట్టుపల్లి అశోక్ రెడ్డి,నల్గొండ లయన్స్ క్లబ్ కార్యదర్శి నిమ్మల పిచ్చయ్య, నకిరేకల్ లయన్స్ క్లబ్ వృద్ధాశ్రమ చారిటబుల్ ఛైర్మెన్ నెమరుగోమ్ముల రామ్మోహన్ రావు,ఫాస్ట్ జోన్ ఛైర్మెన్ ఎర్ర శంభులింగారెడ్డి,జడ్పి స్కూల్ హెచ్ ఎం కోట మల్లయ్య,శాలిగౌరారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, కోశాధికారి వడ్లకొండ బిక్షం,సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

చలో అసెంబ్లీ ముట్టడి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

మాలమహా నాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు

మాలలను కించపరుస్తూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ చేస్తామని చెప్పడం చాలా బాధాకరం అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఒక్క మాల కుటుంబం కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి ముందుండి కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి మాలలు ఎనలేని కృషి చేయడం జరిగింది అది మరిచిపోయిన సీఎం రేవంత్ రెడ్డి మందకృష్ణ మాదిగ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు భయపడి వర్గీకరణ చేస్తామని ప్రకటించడం తీవ్రంగా ఖండిస్తూ 19వ తారీకు నల్లగొండ జిల్లా నుంచి మాలలుఅత్యధిక సంఖ్యలో పాల్గొని అసెంబ్లీ ముట్టడి చేయాలని పిలుపునిచ్చారు

ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఘటనపై అధికారుల విచారణ

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని లోతుకుంట ఆదర్శ పాఠశాల విద్యార్థులపై దాడి చేసి గాయపరిచారనే అంశంపై అధికారులు తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో విచారణ నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశం మేరకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రహీమున్నీస భేగం నుండి విద్యార్థుల దాడి చేసి గాయపరిచిన ఘటన పూర్వాపరాల వివరాలు తెలుసుకొని నివేదికను ఉన్నత అధికారులకు పంపిస్తామన్నారు. ప్రినిపాల్ రహీమున్నీసా బేగం భేగం మాట్లాడుతూ విద్యార్థులు విరామ సమయం పూర్తి అయినా తరగతి గదికి రావడానికి ఆలస్యం కావడంతో వారిని క్రమశిక్షణలో భాగంగా మందలించానే గాని ఏ ఒక్క విద్యార్థికి గాయాలయ్యే విధంగా దాడి చేయలేదని, వాలీబాల్ క్రీడల్లో చేతులు నొప్పి వస్తుందని అనడంతో వారిని ఆసుపత్రికి పంపించి వైద్యం చేయించానని తెలిపారు. ప్రిన్సిపాల్ కొట్టింది వాస్తవమే ఆదర్శ పాఠశాలలో విరామ సమయంలో మేము రాగి జావా తాగి తరగతి గదికి వెళ్ళడానికి ఆలస్యం కావడంతో 8 మంది అమ్మాయిలను ప్రిన్సిపాల్ మేడం ప్లాస్టిక్ పైపుతో కొట్టడంతో కోరబోయిన సాక్షిత నాతోపాటు గోగు అఖిల మా ఇద్దరికీ చేతులకు తీవ్రంగా నొప్పి వచ్చింది. మరుసటిరోజు నొప్పి వస్తుందని మా ఇద్దరినీ ప్రిన్సిపాల్ స్థానిక ఓ ప్రయివేటు ఆసుపత్రికి పంపించి వైద్యం చేయించారని సాక్షిత తెలిపారు.

మెమోంటో ప్రశంశాపత్రాలు అందుకున్న జీనియస్ పాఠశాల విద్యార్థులు

అభినందించిన జాగృతి విద్యసంస్థల చైర్మెన్ డా,బొజ్జ సూర్యనారాయణరెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

నోబుల్ ఎడ్యుకేషన్ సెంట్రల్ తమిళనాడు వారి ఆధ్వర్యంలో 2004 -2005 విద్యా సంవత్సరానికి ఆర్ట్స్ క్రాఫ్ట్ కాంపిటీషన్ మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలలో భువనగిరి పట్టణంలోని జీనియస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పలు పోటీలలో పాల్గొని,ప్రధమ స్థానంలో నిలిచి వారిచే మెమొంటోలు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జాగృతి విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణరెడ్డి, కరెస్పాండంట్ పడాల శ్రీనివాస్ పాల్గొని మంచి ప్రతిభ కనబరిచిన తమ పాఠశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మెమోంటోలను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి పోటీలలో పాల్గొనడం వల్ల తమలో దాగి ఉన్న ప్రతిభ వెలికి వస్తుందని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతతో పాటు కొత్త అంశాల పట్ల అవగాహన వస్తుందని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారిని మెరుగ్గా తీర్చిదిద్ది ప్రోత్సహించిన ఉపాధ్యా యులు హాజెరా జబీన్,రాధిక సింధు,శాంభవి ఉదయ భానులను నిర్వాహకులు వారికి బహుకరించిన గోల్డ్ మెడల్ ప్రశంసాపత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత,ఏ ఓ రవి పాల్గొన్నారు.అలాగే విజేత ల వివరాలను తెలిపారు.1వ తరగతి,ఎస్, నిక్షిత్ రెడ్డి పేపర్ (క్రాఫ్)ఆఏషా ఇరామ్,(డ్రాయింగ్) 3వ తరగతి,విద్యార్థులు టి,రుచిత (డ్రాయింగ్)రేవన్స్ కృష్ణ 4,వ తరగతి విద్యార్థులు,ఆర్, ఆరాధ్య,(డ్రాయింగ్)వై,కీర్తి చందన (డ్రాయింగ్)మనస్వి రెడ్డి (హ్యాండ్ రైటింగ్)5వ తరగతి విద్యార్థులు, మోక్ష శ్రీ (డ్రాయింగ్)ఎం,సుచాక్షు (డ్రాయింగ్)6వ తరగతి విద్యార్థులు ఎం,శ్రేయన్స్ త్రిపాఠీ (డ్రాయింగ్) టి,అభినవ్ గౌడ్ (డ్రాయింగ్)7వ తరగతి విద్యార్థులు, షాహిస సాహు,(కార్డ్ మేకింగ్)8వ తరగతి విద్యార్థులు, ఎం,అద్వితా (డ్రాయింగ్)కే,కార్తికేయ (హ్యాండ్ రైటింగ్)ఎం,మనోజ్ఞ (డ్రాయింగ్) కే,సాయి కార్తికేయ (హ్యాండ్ రైటింగ్)ఎం,సింధుప్రియ (హ్యాండ్ రైటింగ్)వై,శ్రీచరన్,(పేపర్ క్రాఫ్ట్)లో ప్రతిభ కనబరిచారు.

డయాలసిస్ కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలి

నవతెలంగాణ-మర్రిగూడ

డయాలసిస్ కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించి,ప్రభుత్వాస్పత్రిలో రెగ్యులర్ డాక్టర్లను నియమించాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి,తాసిల్దార్ బక్క శ్రీనివాసులు కు వినతి పత్రం అందజేసిన సందర్భంగా వారు మాట్లాడారు.ప్రభుత్వాస్పత్రిలో కేవలం ఆరుగురు డాక్టర్లు మాత్రమే ఉన్నారని వారు కూడా డిప్యూటేషన్ పై వచ్చారని,రెగ్యులర్ డాక్టర్లతో పాటు సరిపడ కిందిస్థాయి సిబ్బందిని తీసుకోవాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ప్రతిరోజు 200 నుంచి 300 వరకు ఓపి పేషంట్స్ వస్తూ ఉంటారని,ఎమర్జెన్సీ వార్డుల్లో కూడా 15 నుంచి 20 మంది పేషెంట్లు నిత్యం ఉంటారని వారికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి తక్షణమే రెగ్యులర్ డాక్టర్స్ ను నియమించాలని కోరారు.సుమారు 70 లక్షల వ్యయంతో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని,తక్షణమే డయాలసిస్ సేవలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో డయాలసిస్ సేవలు ప్రారంభించక పోతే యువజన సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు పగిళ్ల సాయి తేజ,జిల్లపల్లి శివ,ప్రజా సంఘాల నాయకులు సల్వోజు రామలింగాచారి,పగిళ్ల సాయి,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లగచర్ల రైతులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు వినతులు

నవతెలంగాణ-తుంగతుర్తి



కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. మంగళవారం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. నిరంకుశ పాలనను నిరసిస్తూ.. ప్రజలంతా అన్నదాతలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాముడు గౌడ్,గుండగాని దుర్గయ్య,కంచర్ల కుశలవ రెడ్డి, పోలేపాక పరమేష్ పాల్గొన్నారు.

హుజూర్ నగర్: కేటీఆర్ పిలుపుమేరకు మండలంలో బీఆర్ఎస్ నాయకులు పట్టణంలోని కోర్టు ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు మరియు ఇతర నాయకులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం లగించర్ల ఘటనలో రైతులకు బేడీలు వేసి కోర్టులోకి తీసుకెళ్లటం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దొండపాటి అప్పిరెడ్డి కొమ్ము కరుణ ఎరుగపిచ్చయ్య అబ్దుల్ నబీ కామిశెట్టి వెంకటేశ్వర్లు మాజీ ఎంపీపీ రెక్కల సుబ్బారెడ్డి ములకలపల్లి రాంబాబు చంద్రమౌళి నాగరాజు వెంకన్న కోలా శ్రీను తదితరులు పాల్గొన్నారు

చింతలపాలెం: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసి నిరసన వ్యక్తం చేసినట్టు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మధిర సత్యనారాయణ రెడ్డి అన్నారు. రైతులపై కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నారని, దానికి నిరసనగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మోర్తాల వెంకట్ రెడ్డి, కొత్తమద్ది వెంకటరెడ్డి, పోలినేడి శ్రీనివాసరావు, పోతంశెట్టి శ్రీనివాసరావు, నన్నేపొంగు సత్యం, కందుల రామకోటిరెడ్డి, షేక్ మైబల్లి, ఉప్పలపాటి నరేష్, చింతలచెరువు వెంకటేశ్వర్లు, చింతీరాల సైదులు, చింతిరాల శ్రీను, ఎర్రబోలు అంకిరెడ్డి, కీర్తి లాలయ్య, గోపిరెడ్డ, శివారెడ్డి, షేక్ లత్తి సాహెబ్, పేరుపొంగు శ్రీను పాల్గొన్నారు.

సూర్యాపేట: లగచర్ల రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని బీఆర్‌యస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన అనంతరం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ,జిల్లా గ్రంధాలయా సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ,పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్,వైస్ ఛైర్మన్ పుట్ట కిషోర్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: గిరిజన రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే గిరిజన రైతులపై అక్రమ కేసులు బనాయించి జైల్లో వేశారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, దూపటి రవి,యాకోబు నాయక్ ,కందుకూరి బాబు, బర్ల వెంకన్న, మెడబోయిన అంజయ్య, మోడెపు వీరయ్య పోట్టపాక నాగరాజు ఏమోజు మదు గిలకత్తుల సుమన్ నాని శ్రీను చేడ విఘ్నేష్ అజాద్ నాగరాజ్ పాల్గొన్నారు.

కలెక్టర్ తక్షణ సాయం

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

పెంపహాడ్ మండలంలోని దోస పహాడ్ గ్రామంలో షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయిన నాలుగు కుటుంబాలకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్ నందు జంగాలపడిగ కాలనీలో ఈ నెల11న షార్ట్ సర్క్యూట్ వలన జరిగిన అగ్ని ప్రమాదంలో నాలుగు పూరి గుడిసెలు కాలిపోగా ఇంటిలో ఉన్న అన్ని వస్తువులు కాలిపోయి,కుటుంబాలు సర్వం కోల్పోయారని తెలిపారు. కాలిపోయిన కుటుంబాల సభ్యులు కడమంచి సాయమ్మ , కడమంచి గంగమ్మ పర్వతం ధనమ్మ, పర్వతం లక్ష్మమ్మ , వారికి ప్రస్తుత సహాయంగా జిల్లా కలెక్టర్ 10 వేల రూపాయలు ,నిత్యవసర సరుకులు ,దుప్పట్లు అందజేశారు.దీనితోపాటు ఇందిరమ్మ ఇండ్లు ఫస్ట్ ఫేస్ లో మంజూరీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లాలు మండల గిరిధర్ రంజిత్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ సతీష్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సంచార యాచాక కులాలకు ప్రభుత్వం న్యాయం చేయాలి

నవతెలంగాణ- శాలిగౌరారం

తెలంగాణ రాష్ట్రం లో ఎస్సీ లలో అన్ని రంగాల్లో వెనక బడిన సంచార యాచక కులాల కు న్యాయం చేయాలని, తెలంగాణ సంచార యాచక కులాల రాష్ట్ర నాయకులు పర్వతం ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ 78 ఏండ్ల స్వాతంత్ర్య కాలంలో సంచార యాచక కులాలైన బేడ బుడిగ జంగం, హెూలీయ దాసరి, సింధు,డక్కలి తదితర కులాలు బ్రతుకు దెరువు కోసం వివిధ ప్రాంతాలు తిరుగుతూ కాలం వెళ్ళ దీస్తున్నారన్నారు. గతం లో పాలించిన ప్రభుత్వాలు ఎవరు కూడా మమ్మల్ని పట్టించుకోలేదని, కొన్ని జిల్లా ల్లో యాచక కులాలకు కుల సర్టిఫికెట్ లు ఇవ్వడం లేదని ఆంజనేయులు వాపోయారు. ప్రభుత్వం ఎస్సీ లకు 25 రిజర్వేషన్ పెంచాలని త్వరలో చేపట్టబోయే ఎస్సీ వర్గీకరణ లో సంచార యాచక కులాలను మాల, మాదిగ లతో కాకుండా ఎస్సీ-ఏలో చేర్చి 10 శాతం కేటాయించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో బేడ బుడిగ జంగం నాయకులు కడమంచి వెంకటయ్య,వానరాశి నారాయణ,కడమంచి సాలయ్య,కడమంచి అంజయ్య,వానరాశి వెంకన్న,వానరాశి యాదగిరి, పరుశరాములు వెంకన్న,వేముల యాదగిరి,కడమంచి సంజీవ్, తూర్పాటి రమేష్,పర్వతం బిక్షం, వేముల శ్రీను, మోతె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీవీబీ ఇకపై తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్

నవతెలంగాణ -చండూరు

ఆంధ్ర ప్రేదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ జనవరి ఒకటి నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ పేరుతో ఖాతాదారులకు సేవలు అందించనున్నట్లు గట్టుప్పల బ్రాంచ్ బ్యాంకు మేనేజర్ శోభారాణి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఏపీజీవీబీ గట్టుప్పల బ్రాంచి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అందించే వ్యవసాయ పంట రుణాలు, మహిళా సంఘాల రుణాలు, గోల్డ్ లోన్స్, డిపాజిట్స్ పై అధిక వడ్డీ, సైబర్ నేరలపై ,కేంద్ర ప్రభుత్వం అందించే బీమా పథకాలు మొదలైన వాటి గూర్చి ఖాతాదారులకు తెలిపారు. ప్రతి ఖాతాదారుడు ఏపీజీవీబీ అందించే సేవలు ఉపయోగించుకోవాలన్నారు. డిసెంబర్ చివరి నాలుగు రోజులు ఖాతాలు పనిచేయవు కావున ఖాతాదారులు గమనించగలరు. అత్యవసర ఉంటే ముందు ఏర్పాటు చేసుకోవాలి లేదా జనవరి నుండి యథావిధిగా పనిచేస్తాయని ఖాతాదారులు సహకరించాలని తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండి ఎవరికీ ఖాతా, ఎటిఎం,ఓటీపీ సి వి నెంబర్లు చెప్పద్దు. ఆన్ లైన్ మోసలపై జాగ్రత్తగా ఉండాలి సూచించారు. ఈ కార్యక్రమం సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటరెడ్డి సేవలు మరువలేనివి

నవతెలంగాణ-మునగాల

వాగ్దేవి విద్యా సంస్థల చైర్మన్ స్వ ర్గీయ బాణాల వెంకట రెడ్డి విద్యా రంగానికి చేసిన సేవలు మరువ లేనివని బిసి విద్యార్థి సంఘం జా తీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపా లో రామ కృష్ణ యాదవ్ అన్నారు మంగళవారం వెంకటరెడ్డి వర్దంతి సందర్భంగా గణపవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమం ది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యా అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు,వెంకట్ రెడ్డి, ఉ పేందర్,జయశ్రీ,రాణి, బీసీ నాయ కులు గండు గోపి గౌడ్, నెమ్మాది అజిత్ పాల్గొన్నారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

నవ తెలంగాణ-చింతలపాలెం

డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారని ఎస్సై అంతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు మల్కాపురం గ్రామంలోని సీత మెమోరియల్ హై స్కూల్ లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని, ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని బ్యాంక్ ఖాతా, ఎటిఎమ్ కార్డ్ వివరాలు, ఒటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని, మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దని, ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో సీత మెమోరియల్ హై స్కూల్ ప్రిన్సిపల్ పి జె థామస్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కళాబృందం సభ్యులు గోపయ్య, గురులింగం, క్రిష్ణ, చారి, నాగర్జున, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..